నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శనివారం 25-2-2023 RNI No.52865/93·Postal No.HQ/SD/258/2021-2023 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి:29 సంచిక: 155 పేజీలు:6 వెల: రూ.1/-

అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి పువ్వాడ

ఖమ్మం, ఫిబ్రవరి 24: (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం జిల్లా పరిషత్ ప్రధాన కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆవిష్కరించారు.

రాజ్యాంగ నిర్మాణకర్త డా.బిఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో రాష్ట్ర ముఖ్యమంత్రి అనేక పథకాలు రూపొందించి అమలు చేస్తున్నారని అన్నారు. వెనుకబడిన వర్గాలకు ప్రభుత్వం అనేక గొప్ప గొప్ప స్థాయిలో అనేక అవకాశాలు కల్పిస్తుందన్నారు.ముఖ్యమంత్రి కేసిఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో ఆయన ఆశయాలను అమలు చేస్తూ నిజమైన అంబేద్కర్ వాదిగా రాష్ట్రంలో పాలన చేస్తున్నారన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా సిఎం కేసిఆర్ పాలన నేడు దేశానికి దిక్సూచిగా మారిందన్నారు.జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్ అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీ నామ నాగేశ్వరరావు, కలెక్టర్ గౌతమ్, జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, ఎమ్మెల్సీ తాత మధు, ఎమ్మెల్యే రాములు నాయక్, మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్ కుమార్, జడ్పీటీసీలు, ఎంపీపీలు తదితరులు పాల్గొన్నారు.

సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు ఎన్నికల షెడ్యూల్ విడుదల

హైదరాబాద్, ఫిబ్రవరి 24:సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పాలకమండలికి ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. ఈరోజు సమావేశమైన వెరిడ్ బోర్డు ఎన్నికల షెడ్యూల్ ను విడుదల చేసింది. మార్చి 1 నుంచి 4 వ తేదీ వరకు కంటోన్మెంట్ ఎన్నికల ఓటర్ల సవరణ చేయనున్నారు. ఈ నేపథ్యంలో మార్చి 4వ తేదీ వరకు కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియ, మార్చి 6వ తేదీన ఓటర్ లిస్ట్ పై అబ్జెక్షన్స్ ఉంటే చెప్పాలని బోర్డు తెలిపింది.

మార్చి 23వ తేదీన ఫైనల్ ఓటర్ లిస్ట్ ను అధికారులు విడుదల చేయనున్నారు. మార్చి 28, 29 తేదీల్లో నామినేషన్ల ఘట్టం, మార్చి 29న లిస్టు సిద్ధమవుతుంది. ఏప్రిల్ 1వ తేదీ స్క్రూట్నీ, ఏప్రిల్ 6వ తేదీ వరకు నామినేషన్ల విత్ డ్రాలు, ఏప్రిల్ 10వ తేదీన సింబల్స్ కేటాయింపు జరుగుతుంది. అనంతరం ఎన్నికల ప్రచారం దాదాపు 20 రోజుల సాగనుంది. ఇక ఏప్రిల్ 30వ తేదీన ఎన్నికలు జరగనున్నట్లు బ్రిగేడియర్ సోమశంకర్ తో పాటు సీఈఓ మధుకర్ నాయక్ లు స్పష్టం చేశారు.

మెడికల్ పీజీ విద్యార్థిని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న గవర్నర్

హైదరాబాద్ ఫిబ్రవరి 24 (ఎక్స్ ప్రెస్ న్యూస్);రాష్ట్ర గవర్నర్ డా. తమిళిసై సౌందరరాజన్ గురువారం నిమ్స్ ఆసుపత్రిని సందర్శించి వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజీలో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన మెడికల్ పీజీ విద్యార్థిని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ఆమె త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

టీఎస్ పీజీఈసెట్ షెడ్యూల్‌ను విడుదల చేసిన జేఎన్టీయూ

హైదరాబాద్, ఫిబ్రవరి 24:హైదరాబాద్‌లోని జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ శుక్రవారం టీఎస్ పీజీఈసెట్ షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ ద్వారా 2023-24 విద్యా సంవత్సరానికి ఎంఈ, ఎంటెక్, ఎంఆర్క్ కోర్సుల్లో ప్రవేశాలు కల్పించనున్నారు.

టీఎస్ పీజీఈసెట్‌కు సంబంధించిన నోటిఫికేషన్ ఫిబ్రవరి 28న విడుదల కానుంది. మార్చి 3వ తేదీ నుంచి ఆన్‌లైన్‌లో అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఎలాంటి ఆలస్య రుసుం లేకుండా ఏప్రిల్ 30వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. మే 2 నుంచి 4వ తేదీ మధ్యలో దరఖాస్తులను ఎడిట్ చేసుకునేందుకు అవకాశం కల్పించారు. రూ. 250 ఆలస్య రుసుంతో మే 5 వరకు, రూ. 1000 తో మే 10, రూ. 2,500తో మే 15, రూ. 5 వేల ఆలస్య రుసుంతో మే 24వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. మే 21 నుంచి టీఎస్ పీజీఈసెట్ వెబ్‌సైట్ నుంచి హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

ప్రభుత్వ లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలి

మెదక్, ఫిబ్రవరి 24: (నేటినిజం ప్రతినిధి):ప్రభుత్వ లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి మునిసిపల్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి కంటి వెలుగు, పట్టణ ప్రాంతాలలో రెండు పడక గదుల నిర్మాణం, 58, 59, 76 జి.ఓ.ల మేరకు ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణ, పోడు భూములు, ఆయిల్ పామ్ సాగుపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పట్టాలు లేకుండా ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములు, ఆబాది గ్రామకంఠం, శిఖం , వక్ఫ్, దేవాదాయ భూముల మొదలగు వివరాలను ప్రోఫార్మా 1 ప్రకారం సేకరించామని,. సదరు భూమి క్రమబద్ధీకరణ చేసేందుకు గల అవకాశాలు, ప్రాతిపదిక, అనుసరించాల్సిన విధానంపై నివేదిక తయారు చేయవలసినదిగా కలెక్టర్ లకు సూచించార?

కం॥ కుసుమమ్ములలోనొలుచెద
తి సుగుసు తి శ్రాంతి పేరి బిమల రచనలుతనన
ర్తన మాన కళా పాటవయుని
రసవాదిని ఘంటాభూషి రంగాచార్యున్ !!

(ఫిబ్రవరి 25 మాడిభూషి రంగాచార్యులు పుట్టిన రోజు..) -రాధశ్రీ సెల్:9494481210

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

ప్రపంచంలోని టాప్-10 ఫార్మాకంపెనీల్లో నాలుగు తెలంగాణలోనే..

- పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్

హైదరాబాద్ ఫిబ్రవరి 24 (ఎక్స్ ప్రెస్ న్యూస్: ప్రపంచంలోని టాప్-10 ఫార్మాకంపెనీల్లో నాలుగు తెలంగాణలో కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఇప్పటికే లైఫ్ సైన్సెస్, ఫార్మారంగ, పర్యావరణ వ్యవస్థకు నిలయంగా ఉందని చెప్పారు. ఇక్కడ 8 వందలకుపైగా ఫార్మా, బయోటెక్ కంపెనీలు ఉన్నాయన్నారు. హెచ్ఐసీసీలో మూడు రోజులపాటు జరుగనున్న బయో ఏషియా-2023 సదస్సును మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రపంచంలోనే మూడింట ఒకవంతు వ్యాక్సిన్ల ఉత్పత్తి తెలంగాణలో జరుగుతున్నదని వెల్లడించారు. దేశీయ ఔషధ ఎగుమతుల్లో 30 శాతం, ఏపీఐ ఉత్పత్తిలో 40 శాతం, ఏపీఐ ఎగుమతుల్లో 50 శాతం తెలంగాణ నుంచే జరుగుతున్నదని చెప్పారు .హైదరాబాద్‌లో బయో ఏషియా సదస్సు నిర్వహించడం ఆనందంగా ఉందని మంత్రి కేటీఆర్ చెప్పారు. లైఫ్‌సైన్స్ రంగంలో ప్రపంచ హబ్‌గా హైదరాబాద్ అవతరించిందని చెప్పారు. హైదరాబాద్ ఫార్మాసిటీ వరల్డ్ లార్జెస్ట్ హబ్‌గా నిర్మాణం జరుగుతున్నదని తెలిపారు. గత ఏండేండ్లలోనే 3 బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడులు వచ్చాయన్నారు. నగరంలో 20కిపైగా లైఫ్‌సైన్సెస్, మెడ్‌టెక్ ఇంక్యుబేటర్లు ఉన్నాయని తెలిపారు. లైఫ్‌సైన్సెస్ రంగం బలోపేతానికి ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో అనేక చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. శాస్త్రవేత్తలు, మేధావులు ఏకమై వైద్య సేవలందించేందుకు కృషి చేయాలని సూచించారు. 2023కు గాను 'జీనోమ్ వ్యాలీ' ఎక్సలెన్స్ అవార్డును ప్రొఫెసర్ రాబర్ట్ లాంగర్‌కు అందజేయనున్నామని చెప్పారు.

ఎనిమిదేండ్లలో మారిన తెలంగాణ ముఖచిత్రం: మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి



బోథ్, ఫిబ్రవరి 24: దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ఎనిమిదేండ్లలో తెలంగాణ ముఖచిత్రమే మారిపోయిందన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పాలన కొనసాగిస్తున్నారని చెప్పారు.

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని నేరడిగొండ జాతీయ రహదారి నుంచి కుంటాల జలపాతానికి వెళ్లే రహదారిలో రూ.3.30 కోట్లతో నిర్మించనున్న హైలెవల్ వంతెన నిర్మాణానికి మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి భూమి పూజ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఉమ్మడి పాలనలో ఎన్ని తిప్పలు పడ్డామో మనందరికీ తెలుసన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలకు నిధులు కేటాయించిన పాపాన పోలేదని విమర్శించారు. సమైఖ్య రాష్ట్రంలో పడిన బాధలను గుర్తు చేసుకున్నారు.

అయితే తెలంగాణ ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో పరిస్థితి పూర్తిగా మారిపోయిందని చెప్పారు. రైతుల సంక్షేమం కోసం రైతుబంధు, రైతు బీమా, సకాలంలో ఎరువుల పంపిణీ, 24 గంటల నాణ్యమైన విద్యుత్తు సరఫరా లాంటి అనేక పథకాలను సీఎం కేసీఆర్ అమలు చేస్తున్నారని తెలిపారు. ఆసరా, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, డబుల్ బెడ్ రూం ఇండ్లు, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, పేదలకు కార్పొరేట్ స్థాయిలో ఉత్తమ వైద్య సేవలు, విద్యారంగంలో రెసిడెన్షియల్ స్కూళ్లు, కాలేజీలు ఏర్పాటు చేశారని.. ఇలా ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కు మాత్రమే దక్కుతుందన్నారు.

నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు ప్రభుత్వం కృషి : మంత్రి గంగుల కమలాకర్

కరీంనగర్, ఫిబ్రవరి 24:తెలంగాణ వ్యాప్తంగా రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్ స్పష్టం చేశారు. కరీంనగర్ నియోజకవర్గంలోని తీగలగుట్టపల్లి, ఖాజీపూర్ గ్రామాల్లో రూ. 5.5 కోట్లతో నూతనంగా మంజూరైన సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు మంత్రి కమలాకర్ శుక్రవారం భూమి పూజ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సబ్ స్టేషన్ నిర్మాణం వల్ల పలు గ్రామాలకు లో ఓల్టేజీ సమస్య తీరడంతో పాటు నిరంతరం నాణ్యమైన విద్యుత్ అందుతుందని పేర్కొన్నారు. తీగలగుట్టపల్లిలో రూ. 2.5 కోట్లతో, ఖాజీపూర్‌లో రూ. 3 కోట్లతో 33/11 కేవీ సబ్ స్టేషన్‌లను నిర్మిస్తున్నామని వెల్లడించారు. మెరుగైన విద్యుత్తు సేవలను అందించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. ఇప్పటికే పెరుగుతున్నడిమాండ్‌కు తగినట్లు సరఫరాపై దృష్టి సారించిన యంత్రాంగం లోవోల్టేజీ సమస్యను అధిగమించేందుకు చర్యలు తీసుకుంటుందని అన్నారు. క్షేత్రస్థాయి నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకుని కొత్త ఉపకేంద్రాలను ఏర్పాటు చేస్తుందని వెల్లడించారు.

విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేసేలా కృషి చేసిన మంత్రి గంగుల కమలాకర్‌ను తీగలగుట్టపల్లి, ఖాజీపూర్ గ్రామస్థులు శాలువాలతో సన్మానించారు. గతంలో ఈ ప్రాంతంలో సాగు రైతులు విద్యుత్ సరఫరా లేక ఎన్నో ఇబ్బందులు పడేవారని, వారి ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని ఈ ప్రాంతానికి 24 గంటల విద్యుత్ సరఫరా చేయాలని ప్రభుత్వం సంకల్పించినట్లు తెలిపారు. తెలంగాణ రాక ముందు రాష్ట్రంలో విద్యుత్ కోతలతో సతమతమయ్యే వారమని,అధికారంలోకి వచ్చిన తర్వాత నిరంతరం విద్యుత్ సరఫరా చేస్తున్నారన్నారు.

తెలుగు నేలపై ఉన్న ప్రతి ఒక్కరు తెలుగు నేర్చుకోవాలి

-తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి చైర్మన్ నందిని సిద్ధారెడ్డి

హైదరాబాద్ ఫిబ్రవరి 24 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); తెలుగు నేలపై తెలుగు వర్ధిల్లాలని ప్రముఖ రచయిత, నంది అవార్డు గ్రహీత, తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి చైర్మన్ నందిని సిద్ధారెడ్డి అన్నారు. తెలుగు నాడు సమితి ఆధ్వర్యంలో కుషాయిగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని జరిగిన కార్యక్రమంలో నందిని సిద్ధారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు నేలపై ఉన్న ప్రతి ఒక్కరు తెలుగు నేర్చుకోవాలని తెలుగులోనే మాట్లాడాలని తద్వారా తెలుగు వర్ధిల్లాలని ఆయన కోరారు. విద్యార్థులు రేపు ప్రభుత్వం ఉద్యోగాలు రావాలన్నా, ఉన్నత స్థానాలకు ఎదగాలంటే తెలుగు భాష ఖచ్చితంగా వచ్చి తీరాలని ఆయన సూచించారు. ఇటీవల పబ్లిక్ సర్వీస్ కమిషన్ జరిపిన ఇంటర్వ్యూలలో కొద్దిమంది అభ్యర్థులు తెలుగు వార్తాపత్రిక చదవటం కూడా రానివారు వచ్చారని వారిని చూస్తే తనకు ఆశ్చర్యం వేసిందని అన్నారు. తెలుగు భాషని సంపూర్ణంగా నేర్చుకుంటే తనకు వచ్చినట్టుగానే అవార్డులు, రివార్డులు, గౌరవ మర్యాదలు దక్కుతాయని తెలిపారు. మన మాతృభాష అయినటువంటి తెలుగుని మర్చిపోవద్దని, కొత్త విషయాలు ఎన్ని నేర్చుకున్న పాత విషయాలు మర్చిపోవద్దు అని విద్యార్థులకు సూచించారు. ఇటువంటి భాషా దినోత్సవాలు తరచుగా పాఠశాలలో జరపాలని ఆయన కోరారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు రంగారెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం యొక్క ప్రాధాన్యతను వివరించారు. తెలుగునాడు సమితి అధ్యక్షులు గుమ్మడి హరిప్రసాద్ మాట్లాడుతూ తెలుగు వికాసానికి, తెలుగు భాష పరిరక్షణకు 2003 సంవత్సరం నుండి తెలుగునాడు సమితి ఎంతో కృషి చేస్తుందని వివరించారు. ధరణి దినపత్రిక సంపాదకులు జి రోజా రాణి విద్యార్థులకు మాతృభాష ప్రాధాన్యతను తెలిపారు. అంతర్జాతీయ మాతృభాష దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు జరిపిన వ్యాసరచన, ఉపన్యాస పోటీలలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు నందిని సిద్ధారెడ్డి చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగు ఉపాధ్యాయులను తెలుగునాడు సమితి వారు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు లక్ష్మణ్, లచ్చిరామ్, రజిత, నిర్మలా శ్రీ, జ్యోతి, శ్రీనివాస్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీ గవర్నర్‌గా జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రమాణ స్వీకారం

అమరావతి ఫిబ్రవరి 24 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: రాష్ట్ర నూతన గవర్నర్‌గా జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రమాణస్వీకారం చేశారు. శుక్రవారం ఉదయం రాజ్‌భవన్‌లో అబ్దుల్ చేత హైకోర్టు సీజే ప్రశాంత్‌కుమార్ మిశ్రా ప్రమాణం చేయించారు. రాష్ట్ర విభజన తర్వాత ఏపీకి మూడో గవర్నర్‌గా అబ్దుల్ నజీర్ బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ,ప్రతిపక్ష నేత చంద్రబాబు ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.కర్ణాటక కు చెందిన అబ్దుల్ నజీర్ సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా పనిచేసి గతనెలలో రిటైర్ అయ్యారు. సుప్రీంకోర్టు జడ్జి గా జస్టిస్ అబ్దుల్ నజీర్ కీలక తీర్పులు ఇచ్చారు. అయితే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేయకుండానే నేరుగా దేశ అత్యున్నత న్యాయస్థానానికి ప్రమోట్ వారిలో మూడో వ్యక్తిగా అబ్దుల్ నజీర్ గుర్తింపు పొందారు.

వేసవి దృష్ట్యా.. ప్రయాణికులకు అవసరమైన ఏర్పాట్లు చేయండి.. అధికారులకు ఆర్టీసీ ఎండీ ఆదేశాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 24: తెలంగాణ వ్యాప్తంగా ఎండలు మండిపోతున్న క్రమంలో ఆర్టీసీ ప్రయాణికులకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు టీఎస్ ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ ఆదేశించారు. రీజినల్ మేనేజర్లు, డిపో మేనేజర్లతో పాటు ఇతర ఉన్నతాధికారులతో ఎండీ సజ్జనార్ శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. బస్టాండ్లు, బస్ స్టేషన్లలో ప్రయాణికులకు సురక్షితమైన తాగునీటిని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. మంచినీటితో పాటు ఫ్యాన్లు, ఎయిర్ కూలర్లు, కూర్చొనేందుకు బెంచీలు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రయాణికులకు అన్ని రకాల సేవలను అందించాలని చెప్పారు.

రాబోయే రోజుల్లో పెళ్లిళ్లు, ఇతర ఫంక్షన్లు అధికంగా ఉంటాయని సజ్జనార్ తెలిపారు. మార్చి నెలలో ప్రయాణికుల రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉంది. రద్దీకి సరిపడా బస్సులను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. కిరాయి బస్సులపై 10 శాతం రాయితీ ఇస్తున్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. వివిధ బస్సు సర్వీసులపై ఉన్న ఆఫర్లను కూడా ప్రయాణికుల దృష్టికి తీసుకెళ్లాలని సజ్జనార్ సూచించారు.

ఈ నెల 26 న వివిధ కార్యక్రమాలలో పాల్గొననున్న రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్య శాఖామంత్రి హరీష్ రావు

మెదక్, ఫిబ్రవరి 24: (నేటినిజం ప్రతినిధి):రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్య శాఖామంత్రి హరీష్ రావు ఈ నెల 26 న వివిధ కార్యక్రమాలలో పాల్గొనుటకు మెదక్ వస్తున్నారని జిల్లా కలెక్టర్ రాజర్షి షా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంత్రి ఆదివారం మధ్యాన్నం 3 గంటలకు మెదక్ పట్టణం చేరుకొని మాతా శిశు సంరక్షణ కేంద్రంలో ఏర్పాటు చేసిన క్రిటికల్ కేర్ యూనిట్ ను ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. 4 గంటలకు బస్తీ దవాఖానను, 5 గంటలకు గోసముద్రం చెరువులో బోటు షికారును ప్రారంభిస్తారని అన్నారు. సాయంత్రం 6 గంటలకు ఏడుపాయల ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పరంపర శ్రీదేవి నృత్య ప్రదర్శన కార్యక్రమానికి హాజరైన అనంతరం రాత్రి 7 గంటలకు తిరిగి హైదరాబాద్ బయలు దేరి వెళతారని కలెక్టర్ తెలిపారు.



ఉక్రెయిన్ - రష్యా యుద్ధానికి ఏడాది పూర్తి

24 ఫిబ్రవరి 2022న 4.4 కోట్ల జనాభా కలిగిన ఉక్రెయిన్‌పై రష్యా ముప్పేట దాడితో ప్రారంభమైన భీకర యుద్ధం గత ఏడాదిగా కొనసాగుతూనే ఉన్నది. ఇరుపక్షాలు అపార ఆస్తి, ప్రాణ నష్టాలను చవిచూస్తూనే ఉన్నాయి. యుక్రెయిన్ దేశంలో యుద్ధం మిగిల్చిన విధ్వంసంతో 138 బిలియన్ యూయస్ డాలర్ల మౌళిక సదుపాయాలు బుగ్గిపాలు కావడం, లక్షల మంది పౌరులు నిరాశ్రయులు కావడం, శరణార్థులుగా పొరుగు దేశాలకు/ప్రాంతాలకు వలసలు వెళ్లడం జరుగుతున్నది. ఈ భీకర యుద్ధంలో దాదాపు 1.80 లక్షల వరకు రష్యన్ సైనికులు క్షతగాత్రులు/మరణించడం జరుగగా, ఉక్రెయిన్ పక్షాన లక్షలకుపైగా సైనికులు గాయపడడం/మరణించడం, 30,000ల వరకు పౌరులు కూడా ప్రాణాలు కోల్పోవడం జరిగింది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రారంభించిన ఏకపక్ష యుద్ధంతో ఉక్రెయిన్ పక్షాన యూయస్, యూరోప్ పశ్చిమ దేశాలు నిలుస్తూ అన్ని రకాలుగా ఆ దేశ అధ్యక్షుడు జెలెన్‌స్కీకి సహాయం చేస్తూ రష్యా దాడిని గత ఏడాది కాలంగా నిలువరించడంలో దోహదపడుతూ ఉన్నారు. ఈ యుద్ధంతో ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక మాంద్యం, ఆహార అభద్రత, ఇంధన కొరత, పర్యావరణ విచ్ఛిన్నం, ఆర్థిక సంక్షోభం లాంటి సమస్యలు ఉత్పన్నం కావడం జరుగుతున్నది.

ఐక్యరాజ్యసమితి తాజా తీర్మానం:

ఉక్రెయిన్ రష్యా యుద్ధానికి ఏడాది పూర్తి అయిన సందర్భంగా 23 ఫిబ్రవరి 2023 నిర్వహించిన 193-సభ్యత్వం కలిగిన ఐరాస 11వ అత్యవసర ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో రష్యా దాడిని ఖండిస్తూ యుద్ధం ముగియడానికి రష్యా బలగాలు బేషరతుగా సత్వరమే వెనక్కి తగ్గాలని కోరుతూ తీర్మానం చేశారు. ఈ సమావేశంలో 141 దేశాలు యుద్ధ అంతానికి రష్యా బేషరతుగా, వెంటనే వెనక్కి తగ్గాలని కోరగా తీర్మానించగా, 07 దేశాలు (బెలారస్, కొరియా, ఎరిత్రియా, మాలి, నికార్‌గువా, రష్యా, సిరియా) వ్యతిరేకించగా, 32 దేశాలు ఓటింగుకు హాజరు కాలేదు. ఓటింగుకు హాజరు కాని దేశాల్లో ఇండియా, చైనా లాంటి దేశాలు ఉండడం విశేషం. ఓటింగుకు దూరంగా ఉన్న ఇండియా కూడా యుద్ధం త్వరగా అంతం కావాలని ఇరుపక్షాలను కోరడం మనకు తెలుసు. ఈ ఐరాస తీర్మానానికి ఎలాంటి చట్టబద్ధత లేనప్పటికీ అధిక దేశాలు యుద్ధ ముగింపును కోరుకుంటున్నట్లు తెలుస్తున్నది. భద్రతా మండలిలో రష్యా, చైనా లాంటి దేశాల వీటో పవర్‌తో యుద్ధ అంతానికి ఐరాస ప్రయత్నాలు నిర్వీర్యం అవుతున్నాయి. పుతిన్ పుర్రెలో తిరిగిన దాడి పురుగు కారణంగా ఉక్రెయిన్‌ను ఆక్రమించాలనే దుస్సాహసానికి వ్యతిరేకంగా యుద్ధం ఏడాది కాలంగా కొనసాగడం, ఉక్రెయిన్ ప్రతిఘటనకు (యూయస్, యూరోప్ దేశాలు చేయూతనిస్తూ) రష్యా బలగాలు అపార నష్టాలను చవిచూడడం, దిక్కుతోచని దుస్థితిలో రష్యా యుద్ధం కొనసాగించడం జరుగుతున్నది.

చర్చల ద్వారా పరిష్కారం దొరకదా?!

ఉక్రెయిన్‌పై రష్యా దాడిని సమర్థించుకుంటున్న అధ్యక్షుడు పుతిన్ మాట్లాడుతూ ఈ యుద్ధం కొనసాగడానికి అమెరికా నేతృత్వంలోని పశ్చిమ దేశాలే కారణమని, తమ భూభాగాలను పొందడానికి మాత్రమే ఈ పోరాటం చేస్తున్నామని వాదిస్తున్నారు. మా పోరాటంలో మా మిత్రుడైన చైనా కూడా తమ వైపు నిలబడి చేయూతను ఇస్తున్నట్లు తెలుపుతున్నారు. ఉక్రెయిన్‌తో యుద్ధంలో ఎన్నటికీ మాస్కో గెలవడం అసాధ్యమని యూరోప్ దేశాలు రష్యాను హెచ్చరిస్తున్నాయి. కొద్ది రోజుల్లో/వారాల్లో ముగియవచ్చనుకున్న యుద్ధం వీరోచిత ఉక్రెయిన్ ప్రతిదాడులతో ఏడాది పాటు కొనసాగడం, అపార నష్టాలను ఇరు దేశాలు చవిచూడడం, ప్రపంచ దేశాలు పలు తీవ్ర ప్రభావాలను ఎదుర్కోవడం జరుగుతున్నది. పుతిన్, జెలెన్‌స్కీలు వెనక్కి తగ్గకుండా సై అంటే సై అంటూ కాలుదువ్వడం, యుద్ధాన్ని భీకర స్థాయిలో కొనసాగించడం చూస్తున్నాం. ఉక్రెయిన్ గెలిస్తే అంతర్జాతీయ వేదికల్లో రష్యా ప్రాబల్యం తగ్గడం, రష్యా గెలిస్తే నాటో కూటమితో కొత్త వివాదాలు తలెత్తే అవకాశమే కాకుండా మరికొన్ని యుద్ధాలను ప్రపంచం చూడవచ్చని ఊహిస్తున్నారు. అమెరికా మిత్రదేశాలు అందిస్తున్న ఆయుధాలు, టెక్నాలజీ, ఆర్థిక సహాయంతో ఉక్రెయిన్ యుద్ధాన్ని కొనసాగిస్తున్నది. ఈ సహాయం ఎన్ని రోజులు దొరుకుతుందో తెలియదు. ఎంతటి సమస్యలను అయినా ప్రజాస్వామ్యయుత చర్చల ద్వారా పరిష్కరించుకోవచ్చని, ప్రపంచ దేశాలతో పాటు ఐరాస కూడా ఈ దిశగా ఇరుపక్షాలను అంగీకరింపజేసి, మధ్యేమార్గంగా రాజీ కుదిర్చి ప్రపంచ శాంతి స్థాపన దిశగా పటిష్ట అడుగులు చేయాలని పౌర సమాజం కోరుకుంటున్నది.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

'ప్రగతి' 41వ సమావేశానికి అధ్యక్షత వహించిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24:కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వాల ప్రమేయంతో ఐసిటి ఆధారితం అయిన మల్టి మాడల్ ప్లాట్ ఫార్మ్ ఫార్ ప్రొ-యాక్టివ్ గవర్నెన్స్ ఎండ్ టైమ్ లీ ఇంప్లిమెంటేశన్ (పిఆర్ఎజిఎటిఐ- 'ప్రగతి') యొక్క 41 వ సమావేశం ఈ రోజు న జరగగా, ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఆ సమావేశాని కి అధ్యక్షత వహించారు.

మౌలిక సదుపాయాల రంగం లో కీలకం అయినటువంటి తొమ్మిది ప్రాజెక్టు లను ఈ సమావేశం లో సమీక్షించడమైంది. ఆయా ప్రాజెక్టుల లో.. మూడు ప్రాజెక్టులు రహదారి రవాణా మరియు రాజమార్గాల మంత్రిత్వ శాఖ కు, రెండు ప్రాజెక్టుల రైలు మార్గాల మంత్రిత్వ శాఖ కు చెందినవి ఉండగా, మిగతా నాలుగు ప్రాజెక్టులు విద్యుత్తు మంత్రిత్వ శాఖ, బొగ్గు మంత్రిత్వ శాఖ, పెట్రోలియమ్ డ సహజ వాయువు మంత్రిత్వ శాఖ తో పాటు, ఆరోగ్యం డ కుటుంబ సంక్షేమం మంత్రిత్వ శాఖ కు సంబంధించిన ఒక్కొక్క ప్రాజెక్టు.. ఉన్నాయి. ఈ తొమ్మిది ప్రాజెక్టు ల మొత్తం వ్యయం 41,500 కోట్ల రూపాయల కు పైబడింది. ఈ ప్రాజెక్టు లు 13 రాష్ట్రాల కు సంబంధించినవి. ఆ పదమూడు రాష్ట్రాల లో ఛత్తీస్ గఢ్, పంజాబ్, బిహార్, మధ్య ప్రదేశ్, ఉత్తర్ ప్రదేశ్, ఝార్ ఖండ్, కేరళ, కర్నాటక, తమిళ నాడు, అసమ్, గుజరాత్, మహారాష్ట్ర మరియు అరుణాచల్ ప్రదేశ్ ఉన్నాయి. ఈ సమావేశం లో మిశన్ అమృత్ సరోవర్ ను గురించి కూడా సమీక్షించడమైంది.

మౌలిక సదుపాయాల రంగ ప్రాజెక్టుల తాలూకు ప్రణాళిక రచన కోసం పిఎమ్ గతిశక్తి పోర్టల్ ను ఉపయోగించుకోవాలి అంటూ మంత్రిత్వ శాఖల కు మరియు రాష్ట్ర ప్రభుత్వాల కు ప్రధాన మంత్రి సలహా ఇచ్చారు. ప్రాజెక్టుల ను అనుకున్న సమయాని కి పూర్తి చేయడం కోసమని భూమి సేకరణ, ఉపయోగించే వస్తు సామగ్రి తరలింపు మరియు ఇతరత్రా అంశాల ను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించుకొంటే బాగుంటుందని ఆయన నొక్కిచెప్పారు. కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖల కు మరియు రాష్ట్ర ప్రభుత్వాల కు మధ్య తగిన సమన్వయాన్ని నెలకొల్పుకోవడం ముఖ్యం అని ఆయన ఉద్ఘాటించారు.

సమావేశం లో భాగం గా, ప్రధాన మంత్రి 'మిశన్ అమృత్ సరోవర్' ను గురించి కూడా సమీక్షించారు. ఆయన డ్రోన్ మాధ్యం ద్వారా బిహార్ లోని కిశన్ గంజ్ లో మరియు గుజరాత్ లోని బోటాడ్ లో అమృత్ సరోవర్ ప్రదేశాల వాస్తవ కాల పరిశీలన ను కూడా చేపట్టారు. వర్షరుతువు వచ్చే లోపే మిశన్ మోడ్ లో అమృత్ సరోవర్ సంబంధి పనుల ను పూర్తి చేయాలంటూ అన్ని మంత్రిత్వ శాఖల కు మరియు రాష్ట్ర ప్రభుత్వాల కు ప్రధాన మంత్రి సూచించారు. ఈ పథకం లో భాగం గా 50,000 అమృత సరోవరాల లక్ష్యాన్ని అనుకున్న కాలం కంటే ముందుగానే పూర్తి చేయడం కోసం బ్లాక్ స్థాయి పర్యవేక్షణ అవసరమని ప్రధాన మంత్రి స్పష్టం చేశారు.

రాబోయే కాలాన్ని దృష్టి లో పెట్టుకొని నీటి ని సంరక్షించడం లో సహాయకారి గా ఉండేటట్లు దేశవ్యాప్తం గా అన్ని జలాశయాల ను పునరుత్తేజితం చేసేందుకు తోడ్పడాలన్న విశిష్టమైనటువంటి ఆలోచన తో 'మిశన్ అమృత్ సరోవర్' ను చేపట్టడం జరిగింది. ఈ మిశన్ గనుక పూర్తి అయిందీ అంటే నీటి ని నిలవ ఉంచే సామర్థ్యం దాదాపు గా 50 కోట్ల ఘనపు మీటర్ ల కు చేరుకోగలదన్న అంచనా ఉంది. అదే విధం గా కర్బనం అడ్డగింత ఏటా దాదాపు గా 32,000 టన్నుల కు చేరుకొంటుంది; ఇక భూగర్భ జలాలు తిరిగి నిండడం లో 22 మిలియన్ ఘనపు మీటర్ ల పైచిలుకు వృద్ధి చోటుచేసుకోవచ్చున్న అంచనా ఉంది. దీనికి అదనం గా, ఇప్పటికే సిద్ధం అయిన అమృత్ సరోవరాలు సార్వజనిక భాగస్వామ్యం నెలకొన్న కేంద్రాలు గా ఉంటూ, జన్ భాగీదారి భావన ను పెంపొందింపచేస్తున్నాయి. అనేక అమృత్ సరోవర్ ప్రదేశాల లో స్వచ్ఛత ర్యాలీ, నీటిని పొదుపు గా వాడుకొంటాం అంటూ జల శపథం, బడిపిల్లల కు ముగ్గుల పోటీ ల వంటి సామాజిక కార్యాలు మరియు ఛఠ్ పూజ వంటి ధార్మిక ఉత్సవాలు మొదలైన వాటిని నిర్వహించడం జరుగుతున్నది.

సమావేశం లో భాగం గా ప్రధాన మంత్రి 'మిశన్ అమృత్ సరోవర్' ను గురించి కూడా సమీక్షించారు. బిహార్ లోని కిశన్ గంజ్ మరియు గుజరాత్ లోని బోటాడ్ లలో డ్రోన్ ల సాయం తో అమృత్ సరోవర్ ప్రదేశాల వాస్తవకాల వీక్షణాన్ని కూడా ఆయన చేపట్టారు. వర్షకాలం ప్రవేశించే కంటే ముందే అమృత్ సరోవర్ సంబంధి పనుల ను ఉద్యమం తరహా లో ముగించాలంటూ ప్రధాన మంత్రి అన్ని మంత్రిత్వ శాఖల కు మరియు రాష్ట్ర ప్రభుత్వాల కు సూచించారు. ఈ పథకం లో భాగం గా 50,000 అమృత సరోవరాల లక్ష్యాన్ని అనుకున్న కాలం లోపే పూర్తి చేయడం కోసం బ్లాక్ స్థాయి పర్యవేక్షణ చేపట్టాలి అని ప్రధాన మంత్రి స్పష్టం చేశారు.

ప్రగతి సమావేశాల లో ఇంతవరకు మొత్తం 15.82 లక్షల కోట్ల రూపాయలు ఖర్చు అయినటువంటి 328 ప్రాజెక్టుల ను సమీక్షించడమైంది.

10 వేలలోపు పెన్షన్ పొందేవారు రేషన్ కార్డుకు అర్హులు..

అమరావతి, ఫిబ్రవరి 24: రి-టైర్డు ఉద్యోగులు రూ.10 వేలలోపు పెన్షన్ పొందే వారు రేషన్ కార్డు తీసుకునేందుకు అర్హులని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు పౌరసరఫరాలశాఖ ఎక్స్ అఫిషియో కార్యదర్శి హెచ్ అరుణ్ కుమార్ సర్యులర్ జారీ చేశారు. దీంతో ఇప్పుడు రూ.10 వేలలోపు పెన్షన్ పొందే వారికి దరఖాస్తు చేసుకునేందుకు అనుమతివ్వడం వల్ల 19,780 మంది కొత్త రేషన్‌కార్డులు పొందేందుకు అర్హత సాధించారు.

రేషన్ కార్డు పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం విధించిన ఆరెంచల నిబంధనల్లో గ్రామీణ ప్రాంతాల్లో కుటు-ంబ ఆదాయం రూ.10 వేలలోపు, పట్టణ ప్రాంతాల్లో రూ.12 వేలలోపు కలిగి ఉండాలి. ప్రస్తుతం సిఎఫ్ఎంఎస్ నుంచి వేతనాలు పొందుతున్న ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ఆదాయంతో సంబంధం లేకుండా రేషన్‌కార్డును పౌరసరఫరాలశాఖ తిరస్కరిస్తుంది. ఇప్పుడు పెన్షన్ రూ.10 వేలలోపు పొందుతున్న వారు దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపింది.

2022-23కు గాను జనుము ప్యాకేజింగ్ పదార్థాలకు ఉద్దేశించిన రిజర్వేషన్ నియమాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24:జనపనార సంవత్సరం 2022-23 కు గాను ధాన్యం, గోధుమలు, ఇంకా చక్కెర ల ప్యాకింగ్ లో జనపనార ను తప్పనిసరి గా ఉపయోగించాలి అనేటటువంటి రిజర్వేషన్ నియమాల కు భారతదేశ ప్రభుత్వం ఆమోద ముద్ర వేసింది. ఈ విధ్యాత్మకమైనటువంటి నియమాల వల్ల ఆహార ధాన్యాల ప్యాకేజింగ్ విషయం లో పూర్తి స్థాయి లో, చక్కెర ప్యాకింగు కు వచ్చేసరికి 20 శాతం రిజర్వేషన్ అనే నియమాలు వర్తించనున్నాయి. ఇది పశ్చిమ బంగాల్ కు ఒక పెద్ద ప్రోత్సాహకర చర్య కానుంది.

భారతదేశం ఆర్థిక వ్యవస్థ లో జనపనార పరిశ్రమ ఒక ముఖ్య స్థానాన్ని కలిగివుంది. మరీ ముఖ్యం గా పశ్చిమ బంగాల్ లో దాదాపు గా 75 జూట్ మిల్లులు నడుస్తున్నాయి. అవి లక్షల కొద్దీ శ్రమికుల కు బ్రతుకు తెరువు ను చూపిస్తున్నాయి. ఇది జనపనార రంగం లో 40 లక్షల రైతు కుటుంబాల కు దన్ను గా నిలవనున్నది. ఈ నిర్ణయం బిహార్, ఒడిశా, అసమ్, త్రిపుర, మేఘాలయ, ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ లలో జనపనార రంగాని కి సైతం సహాయకారి కానుంది.

జెపిఎమ్ చట్టం లో భాగం గా ఉన్నటువంటి రిజర్వేషన్ సంబంధి నియమాలు 3.70 లక్షల మంది శ్రమికుల కు ప్రత్యక్ష ఉపాధి ని కల్పించడం తో పాటు జనపనార రంగం లో సుమారు గా 40 లక్షల రైతు కుటుంబాల కు మేలు ను చేస్తున్నాయి. జెపిఎమ్ చట్టం, 1987 జనపనార రైతుల , జనపనార తో తయారు చేసే వస్తువుల ఉత్పత్తి లో నిమగ్నం అయిన శ్రమికుల మరియు వ్యక్తుల ప్రయోజనాల ను పరిరక్షిస్తున్నది. జనుము పరిశ్రమ మొత్తం ఉత్పత్తి లో జనపనార తో రూపొందించేటటువంటి సంచులే 75 శాతం వరకు ఉంటాయి. మళ్ళీ ఇందులో కూడాను 85 శాతం సంచుల ను భారత ఆహార సంస్థ (ఎఫ్ సిఐ) కి మరియు స్టేట్ ప్రొక్యూర్ మెంట్ ఏజెన్సీస్ (ఎస్ పిఎ స్) కు సరఫరా చేయడం జరుగుతోంది. మిగిలిన ఉత్పత్తి ని ప్రత్యక్షం గా విక్రయించడం గాని లేదా ఎగుమతి చేయడం గాని జరుగుతున్నది.

ప్రభుత్వం ప్రతి సంవత్సరం లో ఆహార ధాన్యాల ప్యాకింగ్ కోసమని దాదాపు గా 9,000 కోట్ల రూపాయల విలువైన జూట్ సాకింగ్ బ్యాగ్స్ ను కోనుగోలు చేస్తుంటుంది. ఇది జనపనార రైతులు పండించే పంట కు మరియు ఈ రంగం లోని శ్రమికుల కు ఒక అభయం ఇచ్చేటటువంటి బజారు ను ఏర్పరుస్తున్నది.

జూట్ సాకింగ్ బ్యాగ్స్ సరాసరి ఉత్పత్తి ని పరిశీలించి చూసినప్పుడు దాదాపు గా 30 లక్షల బేళ్ళు (9 లక్షల ఎమ్ టి) గా ఉంది; జనపనార రైతులు, జనపనార పరిశ్రమ లో పాలుపంచుకొంటున్న శ్రమికులు మరియు వ్యక్తుల ప్రయోజనాల ను పరిరక్షించడం కోసం జనపనార సంచుల ఉత్పత్తి ని పూర్తి స్థాయి లో వినియోగించేందుకు ప్రభుత్వం కంకణం కట్టుకొంది.

రిజర్వేషన్ కు సంబంధించిన నియమాలు భారతదేశం లో ముడి జనపనార ను దేశీయం గా ఉత్పత్తి చేయడానికి మరియు జనపనార సంబంధి ప్యాకేజింగ్ తాలూకు ప్రయోజనాల ను పెంపొందింప చేయగలుగుతాయి. తద్వారా ఆత్మనిర్భర్ భారత్ ఆశయాని కి అనుగుణం గా భారతదేశాన్ని స్వయం సమృద్ధి దిశ లో ముందుకు తీసుకు పోనున్నాయి. ఇది పర్యావరణాన్ని పరిరక్షించడం లో సైతం దోహదకారి కానుంది. ఎలాగంటే జనపనార అనేది ప్రాకృతికమైనటువంటిది, జనపనార వల్ల కాలుష్యం ఏమంత ఉత్పన్నం కాదు కూడాను, జనపనార ను మళ్ళీ మళ్ళీ ఉపయోగించు కోవచ్చును, అంతేకాకుండా జనపనార ను పునర్ నవీకరించుకోవచ్చును; ఈ కారణం గా స్థిర వృద్ధి సంబంధి కొల మానాల కు ఇది తుల తూగుతుంది.

భారతదేశానికి మరియు గుయానకు మధ్య వాయు సేవల ఒప్పందానికి ఆమోదం తెలిపిన మంత్రిమండలి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24:భారతదేశ ప్రభుత్వాని కి మరియు గుయాన సహకార గణతంత్ర ప్రభుత్వాని కి మధ్య వాయు సేవల ఒప్పందం పై సంతకాలు చేసేందుకు గౌరవనీయులు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షత న సమావేశమైన కేంద్ర మంత్రివర్గం ఆమోదాన్ని తెలియ జేసింది. ఈ ఒప్పందం లో చేరేందుకు గాను అవసరమైన ఆంతరంగిక ప్రక్రియ ను పూర్తి చేసినట్లు గా ప్రతి ఒక్క పక్షం రూఢి చేస్తూ తత్సంబంధి దౌత్య పత్రాల ను ఇచ్చిపుచ్చుకొన్న అనంతర కాలం లో వాయు సేవల ఒప్పందం అమలు లోకి వస్తుంది.

గుయాన లో భారతదేశాని కి చెందిన వారు చెప్పుకోదగిన సంఖ్యల లో ఉన్నారు. మరి 2012 వ సంవత్సర జన గణన ప్రకారం జనాభా లో దాదాపు గా 40 శాతం లెక్క కు వచ్చేటటువంటి అతి పెద్ద నిర్దిష్ట జాతీయ సమూహం గా కూడాను వారు ఉన్నారు. గుయాన తో వాయు సేవ ల ఒప్పందం పై సంతకాలు చేయడం వల్ల రెండు దేశాల మధ్య వాయు మార్గ సేవల ఏర్పాటు కు ఒక రూపు రేఖ సిద్ధం కాగలదు. విమాన యానం బజారు అంతకంత కు పెరుగుతూ ఉండడం, భారతదేశం లో విమాన యాన రంగం లో సంస్కరణల ను చేపట్టిన తరువాత, అంతర్జాతీయ వాయు సంధానం కోసం మార్గాన్ని సుగమం చేయడానికని అనేక దేశాల తో వాయు సేవ ల సంబంధి ఒప్పందం పై సంతకాలు చేయడం జరిగింది. ఎయర్ సర్వీసెస్ అగ్రిమెంట్ (ఎఎస్ఎ) ఇరు దేశాల మధ్య వాయు మార్గ కార్యకలాపాల కోసం ఒక చట్టపరమైన నియమావళి రంగాన్ని సిద్ధం చేస్తుంది. ఇది దేశాల సార్వభౌమత్వం, విమాన యాన సంస్థ ల జాతీయత మరియు ప్రతి ఒక్క పక్షాని కి చెందిన నిర్దిష్ట ఎయర్ లైన్స్ కు వాణిజ్య అవకాశాల ఆదాన ప్రదానం సంబంధి సిద్ధాంతాల పైన ఆధారపడుతుంది. వర్తమానం లో భారతదేశ ప్రభుత్వాని కి మరియు గుయాన సహకార గణతంత్ర ప్రభుత్వాని కి మధ్య ఎటువంటి ఎయర్ సర్వీసెస్ అగ్రిమెంట్ (ఎఎస్ఎ) అనేది లేదు.

భారతదేశం, గుయాన లు కన్ వెన్షన్ ఆన్ ఇంటర్ నేశనల్ సివిల్ ఏవియేశన్ (చికాగో కన్ వెన్షన్) యొక్క సంతకం దారు దేశాలు గా ఉన్నాయి. భారతదేశ గణతంత్ర ప్రభుత్వం మరియు గుయాన సహకార గణతంత్ర ప్రభుత్వం ల ప్రతినిధి వర్గాలు ఐసిఎఒ ఎయర్ సర్వీసెస్ సంప్రదింపుల కార్యక్రమం జరిగిన కాలం లో అంటే 2016 వ సంవత్సరం లో డిసెంబర్ 6 వ తేదీ నాడు బహామాస్ లోని నసావు లో కలుసుకొన్నాయి ఆ సందర్భం లో భారతదేశాని కి, గుయానా కి మధ్య 06 2016 వ సంవత్సరం డిసెంబర్ 06 న జరిగిన అవగాహన పూర్వక ఒప్పందం ప్రకారం రెండు దేశాల మధ్య నిర్ధారిత వాయు సేవల కై ఎఎస్ఎ యొక్క ప్రచురిత దస్తావేజు లను దాఖలు చేశాయి.

భారతదేశాని కి మరియు గుయాన సహకార గణతంత్రాని కి మధ్య క్రొత్త వాయు సేవల ఒప్పందం ఇరు పక్షాల విమాన రవాణాదారు సంస్థల కు వాణిజ్య పరమైన అవకాశాల ను అందినప్పుడే, అంతరాయాని కి తావు ఉండనటువంటి సంధానాని కి అనువైన వాతావరణాన్ని కల్పించగలదు.

అంగన్ వాడీ కేంద్రాల అద్దె చెల్లింపులకు కమీషన్‌ల గండం...

అమరావతి, ఫిబ్రవరి 24:రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో మళ్లి వసూళ్ల పర్వం తెరపైకి వచ్చింది. రాష్ట్రంలోని అద్దె అంగన్‌వాడీ కేంద్రాల అద్దె మొత్తాన్ని ప్రభుత్వం ఇటీవల పెంచడం కొందరు అవినీతి అధికారులకు వరంగా మారింది. రాష్ట్రప్రభుత్వం గత ఏడాది అక్టోబర్ నుంచి అద్దె అంగన్‌వాడీ కేంద్రాల బాడుగను పెంచుతూ ఉత్తర్వులు ఇచ్చింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 25 వేల 304 అద్దె అం గన్‌వాడీ కేంద్రాలకు ఊరట లభించింది. అరకొర సౌకర్యాలు, చాలీచాలని వసతుల తో కునారిల్లుతున్న అంగన్‌వాడీ కేంద్రాలు ప్రస్తుతం ప్రభుత్వం తీసకున్న అద్దె పెంపు నిర్ణయంతో మెరుగైన స్థితికి చేరే అవకాశాలు లభించాయి. ప్రభుత్వం మార్గదర్శకాల ప్రకారం గతంలో పట్టణాల్లోని అద్దె అంగన్‌వాడీ కేంద్రాలకు రూ. 4 వేలు, గ్రామీణ ప్రాంతాల్లోని కేంద్రాలకు రూ. 2 వేలు చొప్పున అద్దె మొత్తాన్ని చెల్లిం చేవారు. దశాబ్ద కాలంగా అద్దెలు పెంపునకు నోచుకోలేదు. దీంతో చాలీచాలని ఇరుకు గదుల్లోనే అద్దె అంగన్‌వాడీ కేంద్రాలు నడుస్తూ వచ్చాయి. ఈ పరిస్థితిని గమనిం చిన ప్రభుత్వం, సౌకర్యాల మెరుగుకు నిర్ణయం తీసుకుని అద్దెల మొత్తాన్ని పెం చింది. తాజాగా గత ఏడాది అక్టోబర్ నుంచి కొత్త అద్దెలను చెల్లించేందుకు నిర్ణయం తీసుకుంది. పట్టణ ప్రాంతాల్లోని కేంద్రాలకు రూ. 4 వేలకు బదులుగా రూ. 6 వేలు, గ్రామీణ ప్రాంతాల్లో రూ. 2 వేలును రెట్టింపు చేసి రూ. 4 వేలుకు పెంపుదల చేసింది. ఈ నిర్ణయంతో అం గన్‌వాడీలు కొంత ఆనందాన్ని వ్యక్తం చేసినా ఇప్పుడు ఎదురవుతున్న ఇబ్బందులు వారిని నిరాశకు గురి చేస్తున్నాయి.

ప్రభుత్వం తాజాగా పెంచి న మొత్తంతో అద్దె బకా యిలను విడుదల చేయడం కొందరి అధికారులకు కాసులు కురిపిస్తోంది. అందిన కాడికి దండుకునే పనిలో కొన్ని జిల్లాల్లో సీడీపీవోలు ఉన్నారు. అద్దె బిల్లులు చెల్లిం చాలంటే రూ. 2 వేలు ఇస్తేనే బిల్లులు మంజూరు చేస్తామని జులుం

ప్రదర్శిస్తున్నట్లుగా అంగన్‌వాడీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందరు సీడీపీ వోలు అద్దె కేంద్రాల బిల్లుల చెల్లింపులకు అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని అం గన్‌వాడీ యూని యన్ నేతలు ఆరోపిస్తున్నారు. కృష్ణా, గుంటూరు, కడప, అనం తపురం, కర్నూలు జిల్లాల్లో ప్రస్తుతం ఈ వసూళ్లపై బహిరంగంగానే చర్చ జరుగు తోంది. మహిళ శిశు సంక్షేమ శాఖలో జరుగుతున్న ఈ అవినీతిపై అంగన్‌వాడీలు ఒకవైపు, మరోవైపు ఆ శాఖ పరిధిలోని అధికారులే బహిరంగంగా మాట్లాడుకుం టున్న పరిస్థితి ఉంది. కమీషన్లు చెల్లించేందుకు ఇష్టపడని కొందరు అంగన్‌వాడీలు అధికారులను ప్రశ్నిస్తే, రకరకాల ఇబ్బందులకు గురిచేస్తున్నారన్న ఆరోపణలున్నా యి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అద్దె కేంద్రంలో వసతులు లేకపోవడం కొలతలు, గదుల సంఖ్యలో కూడా తేడాలున్నాయని బిల్లులు పెండింగ్ పెడుతున్నట్లుగా ఆవేద న వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాదికి సంబంధించి సెప్టెంబర్ నెల పాత అద్దెతో పాటు అక్టోబర్, నవంబర్, డిసెంబర్ నెలలకు సంబంధించి కొత్త అద్దెలను ప్రభుత్వం మం జూరు చేసింది. ఈ నగదు అంగన్‌వాడీల అకౌంట్లలో నేరుగా జమ అయినప్పటికీ రూ. 2 వేలు అనధికారికంగా కొందరు సీడీపీవోలు వసూలు చేశారని ఆరోపణలు ఉన్నాయి. ఇదిలా ఉంటే టీఏ, డీఏలకు సంబంధించిన బిల్లులు కూడా ఏళ్ల తర బడిగా పెండింగ్ ఉండటం ఇలాంటి సమయంలో అద్దె పెంపు నిధులు వచ్చినా ఫలితం లేదని అంగ న్‌వాడీలు ఆవేదన వెలిబుచ్చుతు న్నారు. ఈ నేపథ్యంలో వివిధ జిల్లాల్లో అనధికారి కంగా జరుగుతున్న ఈ కమీషన్ల పర్వానికి ప్రభుత్వం అడ్డుకట్ట వేయాలని అవినీతి అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని అంగన్ వాడీ వర్కర్లు, యూనియన్లు విజ్ఞప్తి చేస్తున్నాయి.

బిఆర్ఎస్ ప్రభుత్వంలో అవినీతికి అంతులేకుండా పోయింది - ఎంపి అరవింద్

నిజామాబాద్, ఫిబ్రవరి 24:బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అవినీతికి అంతులేకుండా పోయిందని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఎంపీ అరవింద్ కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతును కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని నూతన కలెక్టరేట్ కార్యాల యంలో ఎంపీ అరవింద్ కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుని కలిసారు. నూతన కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టినందుకు కలెక్టర్ కు ఎంపీ పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా లోని పలు సమస్యలను కలెక్టర్ కు వివరిం చారు. కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీ మాట్లా డుతూ బీ ఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో గుండాలు, రౌడీలు రాజ్యమేలు తున్నారని గుండా ల నుంచి ప్రజలను, ప్రజాస్వా మ్యాన్ని కాపాడాలని కలెక్టర్ కోరారు. ఎమ్మెల్యేలు విచ్చల విడిగా భూకబ్జాలు, మోరం తవ్వకాలు చేస్తున్నారని ఆరో పించారు. గుట్టలు, మోరం ఇసుక, బ్రెడ్,బట్టర్ జామ్ లా అయిపోయిందని ఎద్దేవా చేశారు. బోధన్ ప్రాంతంలో పర్యటించానని అక్కడ పలు సమస్యలు మా దృష్టికి వచ్చా యని పేర్కొ న్నారు. ఎక్రమాదల్, మదినా తూలుమ్ పాఠశాలలో ఎయిడె డ్ విద్యార్థులు అంటూ కోట్ల రూపాయలు కాజేసిన సయ్యద్ రబాని బోధన్ ఎమ్మెల్యేకు బంధువు అవుతారని ఆరోపిం చారు. నెక్స్ట్ జనరేషన్ కూడా గంజాయి కి అలవాటు చేస్తు న్నారనీ మండిపడ్డారు.

రేకుర్తి గుట్టపై మంత్రి గంగుల పూజలు

కరీంనగర్, ఫిబ్రవరి 24:కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం రేకుర్తి గుట్టపై స్వయంభూగా వెలిసిన శ్రీ సుదర్శన చక్రం శ్రీలక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయ ముఖద్వారం శంకుస్థాపనలో రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ యాదగిరి సునీ

బీమా ఒప్పందాల్లో ఏఎస్ 117 ప్రమాణాలపై జీవిత బీమా పరిశ్రమతో ఎన్ఎఫ్ఆర్ఏ సమావేశం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24:నేషనల్ ఫైనాన్షియల్ రిపోర్టింగ్ అథారిటీ (ఎన్ఎఫ్ఆర్ఏ) కార్యనిర్వాహక వర్గం, జీవిత బీమా పరిశ్రమకు చెందిన సభ్యులతో నిన్న సమావేశం నిర్వహించింది. బీమా ఒప్పందాల్లో పారదర్శకత పెంచడానికి ఇండ్ ఏఎస్ 117 ఆశిస్తున్న ప్రతిపాదిత మార్పుల గురించి చర్చించింది. ఇర్డాయ్ ప్రతినిధులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఇంటర్నేషనల్ అకౌంటింగ్ స్టాండర్డ్ బోర్డ్ జారీ చేసిన అత్యున్నత ప్రపంచ స్థాయి ప్రామాణిక నిబంధనలైన ఐఎఫ్ఆర్ఎస్ 17 ఇన్సూరెన్స్ ఒప్పందాల ఆధారంగా ఇండ్ ఏఎస్ 117 ప్రమాణాలను రూపొందించారు. వాస్తవానికి, 2017 మేలో జారీ చేసిన ఐఎఫ్ఆర్ఎస్ 17 ప్రపంచవ్యాప్తంగా 1 జనవరి 2023 నుండి అమలులోకి వచ్చింది. ఇన్సూరెన్స్ నిబంధనల్లోని కఠిన నియమాలు, లాభదాయకత, ఆర్థిక స్థితిగతులను బాగా అర్థం చేసుకోవడానికి పెట్టుబడిదార్లకు ఇది సాయపడుతుందని భావిస్తున్నారు.

2018 నుంచి ఉన్న ప్రజాభిప్రాయ సేకరణలతో పాటు ఇండ్ ఏఎస్ 117 కోసం ఐసీఏఐ నుంచి ప్రతిపాదనను ఎన్ఎఫ్ఆర్ఏ అందుకుంది. ఐసీఏఐ జారీ చేసిన ముసాయిదా పత్రాలపై దేశంలోని జీవిత బీమా సంస్థలు తమ ప్రతిస్పందన తెలియజేశాయి. బీమా సంస్థలకు చెందిన బీమాడ పెట్టుబడి ఒప్పందాల ప్రత్యేక లక్షణాలను అర్థం చేసుకోవడానికి ఇండ్ ఏఎస్ 117ను ప్రత్యేకంగా రూపొందించారు. బీమా సంస్థల ఆర్థిక నివేదికల్లోని విషయాలను తెలియజేస్తుంది. ఎన్ఎఫ్ ఆర్ఏ చైర్‌పర్సన్ డా.అజయ్ భూషణ్ పాండే, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో బీమా పరిశ్రమ పోషించే ప్రధాన పాత్ర గురించి మాట్లాడారు. ఐఏఎస్‌బీ అధ్యయనం ప్రకారం, 2015లోని లిస్టెడ్ కంపెనీల మొత్తం ఆస్తుల్లో 12 శాతం బీమా కంపెనీవేని, వి13 ట్రిలియన్ ఆస్తులు ఈ పరిశ్రమకు ఉన్నాయని చెప్పారు. బీమా రంగం ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని, పరిశ్రమ అనుసరించిన పద్ధతులు, పాటించిన ప్రమాణాలను అభినందించడం చాలా ముఖ్యం అన్నారు.ప్రతిపాదిత ఇండ్ ఏఎస్ 117పై విస్తృత సంప్రదింపులు జరిగాయి. సామర్థ్యాన్ని పెంచడం, సంసిద్ధత, నిపుణులను (గణాంక, సాంకేతిక బృందాలు) నియమించుకోవడం, కంపెనీలను సన్నద్ధం చేయడానికి జరుగుతున్న ప్రయత్నాలపై ఇర్డాయ్ ప్రతినిధులు, జీవిత బీమా పరిశ్రమ సభ్యులు వారి ఆలోచనలు అందించారు, చర్చలు ఫలవంతంగా జరిగాయి.

సైఫ్ పై ర్యాగింగ్, లవ్ జిహాద్ కేసు నమోదు చేయాలి.. బండి సంజయ్

వరంగల్, ఫిబ్రవరి 24:సైఫ్ పై ర్యాగింతో పాటు 100శాతం లవ్ జిహాద్ కేసు నమోదు చేయాలని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ డిమాండ్ చేశారు. మెడికో ప్రీతి సంఘటనపై మాజీ ఎంపీ వివేక్ తో కలిసి బండి సంజయ్ స్పందించారు. ప్రీతి లాగా చాలా మంది ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. మెడికో ప్రీతి లాగా చాలా మందిని దుండగులు ఇబ్బంది పెడుతున్నారన్నారు.కష్టపడి చదివే పిల్లలను కోల్పోవడం బాధాకరమన్నారు. వేధింపులు చేసిన వారిపై ప్రభుత్వానికి, పోలీసులకు జాలి కలుగుతుందన్నారు. హిందూ అమ్మాయిలను వేధిస్తున్నారని, ఇతర దేశాల నుంచి డబ్బులు వస్తున్నాయని,టార్గెట్ చేసి వేధిస్తున్నారని ఆరోపించారు. ఇవన్నీ మాట్లాడితే మతం అంటున్నారని, నిందితున్ని కాపాడటం కోసమే చిన్న చిన్న నాన్ బెయిలబుల్ కేసులు పెట్టారని బండి సంజయ్ ఆరోపించారు.

నాణ్యమైన విద్యుత్ అందించేందుకు కృషి.. మంత్రి గంగుల

కరీంనగర్, ఫిబ్రవరి 24: తెలంగాణ వ్యాప్తంగా రైతులకు నాణ్యమైన విద్యుత్తును అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని బీసీ సంక్షేమ పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ పేర్కొన్నారు. ఈరోజు కరీంనగర్ నియోజకవర్గంలో తీగలగుట్టపల్లి ఖాజీపూర్ గ్రామాల్లో రూ. 5.5 కోట్లతో నూతనంగా మంజూరైన సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు మంత్రి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ? సబ్ స్టేషన్ నిర్మాణం వల్ల పలు గ్రామాలకు లో ఓల్టేజీ సమస్య తీరడంతో పాటు నిరంతరం నాణ్యమైన విద్యుత్ అందుతుందని పేర్కొన్నారు.

దీనిలో భాగంగా తీగల గుట్టపల్లిలో రూ.2.5కోట్లు, ఖాజీపూర్ లో రూ.3కోట్లతో 33/11 కెవి సబ్ స్టేషన్ లను నిర్మిస్తున్నామని తగినట్లు సరఫరాపై దృష్టి సారించిన యంత్రాంగం లోవోల్టేజీ సమస్యను రూపు మాపేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. క్షేత్రస్థాయి నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకుని కొత్త ఉపకేంద్రాలను ఏర్పాటు చేస్తుందని వెల్లడించారు. విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేసేలా కృషి చేసిన మంత్రి గంగులను తీగల గుట్టపల్లి, ఖాజీపూర్ గ్రామస్థులు శాలువాలతో సన్మానించారు. గతంలో ఈ ప్రాంతంలో సాగు రైతులు విద్యుత్ సరఫరా లేక ఎన్నో ఇబ్బందులు పడేవారని, వారి ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని ఈ ప్రాంతానికి 24గంటల విద్యుత్ సరఫరా చేయాలని ప్రభుత్వం సంకల్పించినట్లు తెలిపారు. తెలంగాణ రాక ముందు రాష్ట్రంలో విద్యుత్ కోతలతో సతమతమయ్యే వారమని, అధికారంలోకి వచ్చిన తర్వాత నిరంతరం విద్యుత్ సరఫరా చేస్తున్నారన్నారు.

2030 నాటికి డీకార్బనైజేషన్ లక్ష్యాలను, 2070 నాటికి నెట్ జీరో లక్ష్యాలను చేరుకోవడంపై దృష్టి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24:భారతదేశంలో షిప్పింగ్ రంగాన్ని పచ్చగా మార్చడానికి, కాలుష్య తీవ్రతను తగ్గించడానికి ,షిప్పింగ్ రంగంలో పునరుత్పాదక ఇంధనం, గ్రీన్ హైడ్రోజన్ ప్రవేశపెట్టడానికి వ్యూహాలను రూపొందించడానికి రోడ్ మ్యాప్ ను అభివృద్ధి చేయడం చాలా కీలకమని కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్ ,జలమార్గాల మంత్రి శ్రీ సర్బానంద సోనోవాల్ అన్నారు.

నేడు న్యూఢిల్లీలో జరిగిన ప్రపంచ సుస్థిర అభివృద్ధి సదస్సు 2023 లో సమ్మిళిత హరిత వృద్ధికి సాధనాలు, నాయకత్వం అనే అంశంపై సెషన్ లో శ్రీ సర్బానంద సోనోవాల్ ప్రసంగించారు. కొద్ది రోజుల క్రితం పార్లమెంటులో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ లో 'హరిత వృద్ధి' ప్రాధాన్య అంశంగా ఉన్నందున, 2030 డీకార్బనైజేషన్ లక్ష్యాలను, అలాగే 2070 నికర జీరో లక్ష్యాలను చేరుకోవడంపై దృష్టి సారించినట్లు ఆయన చెప్పారు. షిప్పింగ్ రంగానికి కూడా ఇది వర్తిస్తుందని ఆయన అన్నారు. వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ తో పీపీపీ విధానంలో ప్రయాణికులు, సరుకు రవాణాకు ఇంధన సమర్థత, తక్కువ ఖర్చుతో కూడిన రవాణా సాధనంగా కోస్టల్ షిప్పింగ్ ను ప్రోత్సహించాల్సిన అవసరాన్ని బడ్జెట్ లో పేర్కొన్నారు. ఈ ఏడాది భారత్ జీ-20 అధ్యక్ష పదవిని చేపట్టడం, క్లీన్ ఎనర్జీ, గ్రీన్ ట్రాన్సిషన్ పై వర్కింగ్ గ్రూపులు చర్చిస్తుండటంతో మన అభివృద్ధి వ్యూహంగా సమ్మిళిత హరిత వృద్ధి ప్రాముఖ్యతను మళ్లీ నొక్కి చెబుతున్నామని శ్రీ సోనోవాల్ తెలిపారు.

ఈ వృద్ధికి దోహదపడాలంటే హరిత మార్పులకు అత్యంత అవసరమైన సాంకేతిక పరిజ్ఞాన బదిలీపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు.

హరిత మార్పు విధానాలను ప్రధాన స్రవంతిలోకి తీసుకురావడంతో పాటు అభివృద్ధి చెందుతున్న ఇంధన, ఫ్యూయెల్ ఎంపికలపై సరైన అంచనాను చేపట్టాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.

ఎనర్జీ అండ్ రిసోర్సెస్ ఇన్ స్టిట్యూట్ (టెరి) వార్షిక ఫ్లాగ్ షిప్ ఈవెంట్ - వరల్డ్ సస్టెయినబుల్ డెవలప్ మెంట్ సమ్మిట్ లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని మంత్రి అన్నారు.

భూగోళాన్ని మరింత సుస్థిరంగా మార్చే పరిష్కారాలను కనుగొనడానికి స్థిరంగా పనిచేసే పరిశోధనా సంస్థగా, విధానాలపై వారి పని ద్వారా మాత్రమే కాకుండా, హరిత మార్పుకు వీలు కల్పించే సాంకేతిక జోక్యాల ద్వారా కూడా, హరిత వృద్ధి పర్యావరణ వ్యవస్థలో టెరికి కీలక స్థానం ఉందని ఆయన అన్నారు.

ఓడరేవులు, షిప్పింగ్, జలరవాణా మంత్రిత్వ శాఖ ఇటీవల టెరితో చేతులు కలిపి దేశంలోని మొదటి నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ గ్రీన్ పోర్ట్ అండ్ షిప్పింగ్ ను గ్వాల్ పహారీలోని సంస్థ ఫీల్డ్ స్టేషన్ లో ఏర్పాటు చేసిందని శ్రీ సోనోవాల్ తెలిపారు. ఈ నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ దీన్ దయాళ్ పోర్ట్ అథారిటీ, పారాదీప్ పోర్ట్ అథారిటీ, వీవో చిదంబరనార్ పోర్ట్ అథారిటీ ,కొచ్చిన్ షిప్ యార్డ్ లిమిటెడ్ ,టెరి నైపుణ్యాన్ని ఒకచోట చేర్చి, భారతదేశంలో గ్రీన్ షిప్పింగ్ కోసం రెగ్యులేటరీ ఫ్రేమ్ వర్క్ ,ప్రత్యామ్నాయ సాంకేతిక అడాప్షన్ రోడ్ మ్యాప్ ను అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆయన అన్నారు.

సమ్మిళిత హరిత వృద్ధి భవిష్యత్తు అభివృద్ధి జరగడానికి పునాదిగా మారుతున్నందున, ఈ మార్పునకు దోహదపడే విధానాలు, ఫ్రేమ్ వర్క్, వ్యవస్థలను తీసుకురావడం అనివార్యమని శ్రీ సోనోవాల్ అన్నారు.

షిప్పింగ్ రంగం ఎనర్జీ, రిసోర్స్ రెండింటి ఇంటెన్సివ్ అని, ఎనర్జీ, రిసోర్స్ న్యూట్రాలిటీని సాధించడానికి అమలు జరిగే రోడ్ మ్యాప్ అవసరమని మంత్రి అన్నారు.

ఎన్ సి ఒ ఇ జి పి ఎస్ వంటి కార్యక్రమాలు జాతీయ , ఉప-జాతీయ స్థాయిలో నిర్ణయాదికారులకు కార్బన్ న్యూట్రాలిటీ చర్యలను అమలు చేయడానికి , పారిస్ ఒప్పందం ప్రకారం బాధ్యతలను నెరవేర్చడానికి మెథడాలజీ ఫ్రేమ్‌వర్క్‌ను అందజేస్తాయని ఆయన అన్నారు.

ప్రస్తుతం కోస్టల్ షిప్పింగ్ రంగం నుంచి 99 శాతం ఇంధన డిమాండ్ శిలాజ ఇంధనాల ద్వారా, ఫ్యూయల్ ఆయిల్ అండ్ మెరైన్ గ్యాస్ ఆయిల్ (ఎంజీఓ)తో తీరుతోందని సోనోవాల్ తెలిపారు. 2008 ఉద్గార స్థాయిలతో పోలిస్తే 2050 నాటికి షిప్పింగ్ రంగానికి సంబంధించిన జిహెచ్ జి ఉద్గారాలను 50% నుండి 250% మధ్య తీసుకెళ్లవచ్చని ఐఎంఓ తెలిపింది.

2018 లో అవలంబించిన ఐఎంఓ మొత్తం విజన్ ఈ శతాబ్దంలో పరిశ్రమ నుండి గ్రీన్ హౌస్ వాయు ఉద్గారాలను వీలైనంత త్వరగా తొలగించడం అని ఆయన అన్నారు. ఐఎంఓ లక్ష్యానికి అనుగుణంగా 2030 నాటికి భారత షిప్పింగ్ రంగంలో జిహెచ్ జి ఉద్గారాలను 30 శాతానికి తగ్గించాలని ఎంఓపిఎస్ డబ్ల్యు లక్ష్యాన్ని నిర్దేశించుకుందని ఆయన చెప్పారు.

కార్బన్ మోనాక్సైడ్ (సీఓ), అస్థిర సేంద్రియ సమ్మేళనాలు (వీవోసీలు), నైట్రోజన్ ఆక్సైడ్లు (ఎన్ఓఎక్స్), సల్ఫర్ ఆక్సైడ్లు (ఎస్ఓఎక్స్), పార్టిక్యులేట్ మ్యాటర్ (పీఎం) వంటి కాలుష్య కారకాలను పోర్టు కార్యకలాపాల ద్వారా ఉత్పన్నమయ్యే ప్రధాన వాయు కాలుష్య కారకాలుగా మంత్రి పేర్కొన్నారు. డ్రై బల్క్ హ్యాండ్లింగ్ యాంత్రిక పద్ధతిని అవలంబించడం, గ్రీన్ బెల్ట్ కవరేజీని పెంచడం, డీజిల్ ఆర్టిజిసిలను ఇ/హైబ్రిడ్ ఆర్టిజిసిలుగా మార్చడం ఇంకా అనేక ఇతర కాలుష్య నివారణ చర్యలు భారతీయ ప్రధాన ఓడరేవుల ద్వారా అమలులో ఉన్నాయని ఆయన చెప్పారు.

విజన్ 2030 కాలుష్య నివారణ లక్ష్యాలను సాధించడంలో ఎన్ సీఓఈజీపీఎన్ పాత్ర పరివర్తన చెందుతుందని అన్నారు.

సుస్థిరమైన బ్లూ ఎకానమిని రూపొందించడంలో గ్రీన్ షిప్పింగ్ రంగం అత్యంత కీలకమైన అంశమని శ్రీ సోనోవాల్ అన్నారు. అభివృద్ధి చెందుతున్న బ్లూ ఎకానమికి ఉద్గారాలను తగ్గించి ఆకువచ్చ ఇంధనాలను ఎంచుకునే షిప్పింగ్ రంగం అవసరమని ఆయన అన్నారు. బహుళ చొరవలతో మంత్రిత్వ శాఖ 2030, 2070 లక్ష్యాలను సాధించడానికి రంగాలను డీకార్బనైజ్ చేయాలని చూస్తోంది.

2023 మన విజయ సంవత్సరం.. జెలన్ స్కీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24:2023 తమకు విజయ సంవత్సరం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్ స్కీ. ఉక్రెయిన్ పై రష్యా యుద్ధం మొదలుపెట్టి నేటికి ఏడాది అయింది. రెండు వైపులా లక్ష మందికి పైగా చనిపోయారు. ఊర్లకు ఊర్లు నేలమట్టమై ఉక్రెయిన్ శిథిలమైంది. ఆర్థిక ఆంక్షలతో రష్యా అతలాకుతలమైంది. ఇంకా యుద్ధం ముగియలేదు. రెండు దేశాలు వెనక్కి తగ్గలేదు.ఈ నేపథ్యంలో జెలన్ స్కీ .. తన దేశ ప్రజలకు సందేశమిచ్చారు. ఈ మేరకు ఓ వీడియోను ట్వీట్ చేశారు.ఫిబ్రవరి 24న మనలోని లక్షలాది మంది.. ఒక దారిని ఎంచుకున్నారు. తెల్ల జెండాని కాదు.. నీలం, పసుపు రంగు జెండాని ఎంపిక చేసుకున్నాం. పారిపోలేదు.. ఎదుర్కొంటున్నాం, ప్రతిఘటిస్తున్నాం, పోరాడుతున్నాం. ఇది బాధ, దుఃఖం, విశ్వాసం, ఐక్యతా సంవత్సరం. మనం అజేయంగా ఉన్న సంవత్సరం. 2023 మన విజయ సంవత్సరమని మనకు తెలుసు అని ఆయన పేర్కొన్నారు. మరో వీడియోను షేర్ చేసిన జెలెన్ స్కీ.. ఏడాది కిందట ఉక్రెయిన్ ప్రజలను ఉద్దేశించి చేసిన ప్రసంగాన్నిగుర్తు చేసుకున్నారు. సంవత్సరం క్రితం ఇదే రోజున, ఇదే స్థలం నుంచి ఉదయం ఏడు గంటలకు ప్రసంగించాను. అది కూడా కేవలం 67 సెకన్లు మాత్రమేనని తెలిపారు.

మూడు రోజుల ఆలిండియా తైక్వాండో ఛాంపియన్ షిప్‌ను రేపు ప్రారంభించనున్న శ్రీ అనురాగ్ సింగ్ ఠాకూర్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24:2023లో కొరియా-భారత్ దౌత్య సంబంధాల 50వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని భారత యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, కొరియా నేషనల్ స్పోర్ట్స్ యూనివర్శిటీ సంయుక్తంగా ఆల్ ఇండియా ఇంటర్ ఎన్ ఎ ఐ తైక్వాండో ఛాంపియన్ షిప్ ను నిర్వహిస్తున్నాయి.

ఈ సారి అఖిల భారత తైక్వాండో ఛాంపియన్ షిప్ ను ఇరు దేశాల మధ్య స్పోర్ట్స్ ఎక్స్ఛేంజ్ ఈవెంట్ గా ఫిబ్రవరి 24 (శుక్రవారం) నుంచి ఫిబ్రవరి 26 (ఆదివారం) వరకు మూడు రోజుల పాటు న్యూఢిల్లీలోని ఇందిరాగాంధీ స్టేడియంలోని కేడీ జాదవ్ ఇండోర్ రెజ్లింగ్ హాల్ లో నిర్వహించనున్నారు. కొరియా, భారత్ మధ్య దౌత్య సంబంధాల 50వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని, మహమ్మారి సమయం నుంచి స్తంభించిపోయిన తైక్వాండోను పునరుజ్జీవింపజేసేందుకు, ఇరు దేశాల మధ్య ప్రధాన క్రీడా కార్యక్రమంగా భవిష్యత్తుకు పునాది వేసేందుకు ఈ ఛాంపియన్ షిప్ నిర్వహణకు రూపకల్పన చేశారు.

ఫిబ్రవరి 24న ఉదయం 10.30 గంటలకు జరిగే ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్, భారత్ లో కొరియా రాయబారి చాంగ్ జే బోక్, డిప్యూటీ మినిస్టర్ అండ్ పబ్లిక్ డిప్లొమసీ అంబాసిడర్ లీ సంగ్ హ్వా, కొరియా నేషనల్ స్పోర్ట్స్ యూనివర్శిటీ చాన్స్ లర్ అహ్న్ యోంగ్ క్యూ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. ఈ వేడుకలో ఇరు దేశాల మధ్య క్రీడా మార్పిడి రంగంలో అవగాహన ఒప్పందంపై సంతకాలు, కొరియా నేషనల్ స్పోర్ట్స్ యూనివర్శిటీకి చెందిన ప్రదర్శన బృందాలచే ప్రత్యేక ప్రదర్శనలు, కొరియన్ నృత్యం (సాంప్రదాయ, ఆధునిక, ఆచరణాత్మక), తైక్వాండో ప్రదర్శన ,కె-పాప్ కవర్ నృత్యం ఉంటాయి.

మూడు రోజుల పాటు జరిగే తైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీలు పూమ్సే , క్యోరుగి అని పిలువబడే స్పారింగ్ అనే రెండు భాగాలుగా జరుగుతాయి: స్పారింగ్, క్యోరుగి విభాగం క్రీడాకారుల వయస్సు, బరువులో ప్రపంచ తైక్వాండో సమాఖ్య పోటీ నియమాల ప్రకారం విభజించబడుతుంది .పూమ్సే విభాగాన్ని పురుషులు మహిళల విభాగాలుగా మాత్రమే విభజిస్తారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా 79 ప్రాంతీయ కేంద్రాలు, ప్రాంతీయ శిక్షణా కేంద్రాలలో నమోదైన ఎలైట్ తైక్వాండో క్రీడాకారులు మాత్రమే స్పారింగ్ విభాగంలో పాల్గొంటారు, పూమ్సే కేటగిరీ లో కుక్కివోన్-సర్టిఫైడ్ తైక్వాండో డాన్ సర్టిఫికేట్ ఉన్న ఎవరైనా పాల్గొనవచ్చు.

ప్రతి విభాగంలో బంగారు పతకాలు సాధించిన 10 క్యోరుగి, 2 పూమ్సే విజేతలు కొరియా ప్రభుత్వ మద్దతుతో కొరియా నేషనల్ స్పోర్ట్స్ యూనివర్శిటీని సందర్శించి, ఉత్తమ ప్రొఫెసర్ల నుండి సుమారు 3 వారాల పాటు విద్య శిక్షణ కార్యక్రమాన్ని బహుమతిగా అందుకుంటారు.

ఫిబ్రవరి 24 న ఆల్ ఇండియా తైక్వాండో టోర్నమెంట్ ఈవెంట్ ప్రారంభోత్సవం తరువాత, కొరియా నేషనల్ స్పోర్ట్స్ యూనివర్శిటీ ,ఢిల్లీ విశ్వవిద్యాలయంలోని మిరాండా హౌస్ మధ్య మరొక అవగాహన ఒప్పందంపై సంతకం కార్యక్రమం ,కొరియా నేషనల్ స్పోర్ట్స్ యూనివర్శిటీ ప్రత్యేక ప్రదర్శనలు మిరాండా హౌస్ ఆడిటోరియంలో జరుగుతాయి.

కొరియా ప్రభుత్వం ఢిల్లీ విశ్వవిద్యాలయాన్ని భారతదేశంలోని ఉత్తమ, అతిపెద్ద విశ్వవిద్యాలయంగా గుర్తించింది, ఇది మొత్తం 91 కళాశాలలను కలిగి ఉంది. మిరాండా హౌస్ 2017 నుండి 2021 వరకు వరుసగా ఐదుసార్లు భారత విద్యా మంత్రిత్వ శాఖ మూల్యాంకనం ఆధారంగా భారతదేశంలో ఉత్తమ ,ప్రాతినిధ్య కళాశాలగా ఎంపికైంది. రెండు జాతీయ ప్రాతినిధ్య ఉన్నత విద్యా సంస్థల మధ్య అవగాహన ఒప్పందంపై ఆధారపడిన మొదటి ప్రాజెక్టుగా, కొరియా నేషనల్ స్పోర్ట్స్ యూనివర్శిటీ నుండి పంపిన ప్రొఫెసర్ ఈ సంవత్సరం ప్రథమార్థం నుండి మిరాండా హౌస్ లో తైక్వాండో ప్రొఫెషనల్ థియరీ ,ప్రాక్టీస్ తరగతులను నిర్వహిస్తారు.

కొరియన్ కల్చరల్ సెంటర్ ఇండియా డైరెక్టర్ హ్వాంగ్ ఇల్ యోంగ్ మాట్లాడుతూ, ''ఈ తైక్వాండో ఛాంపియన్ షిప్ ఈవెంట్ , రెండు దేశాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న విశ్వవిద్యాలయాల మధ్య అవగాహన ఒప్పందంపై సంతకం కొరియా-భారతదేశం మధ్య క్రీడా మార్పిడిలో ఒక ముఖ్యమైన మైలురాయిగా భావిస్తున్నట్టు చెప్పారు.

'మిరాండా హౌస్‌లో తైక్వాండోను ఒక కోర్సుగా ఎంపిక చేయడం ప్రారంభించి, భారతీయ అగ్రశ్రేణి మేధావి స్త్రీ .విద్యకు గుండెకాయగా, తైక్వాండో నబ్జెక్ట్ క్రమంగా భారతదేశంలోని విద్యా రంగం అంతటా ఒక సాధారణ సబ్జెక్ట్ కోర్సుగా వ్యాప్తి చెందుతుందని ఆశిస్తున్నాము' అన్నారు.

గుంటూరులో ఘరానా మోసం - ఐటి అధికారులమంటూ రూ.50 లక్షల దోపిడీ..

అమరావతి, ఫిబ్రవరి 24:ఐటీ-అధికారు ల పేరు చెప్పి గుంటూరు నగరంలో ఘరానా మో సానికి పాల్పడ్డారు. ఏ మాత్రం అనుమానం రాకుం డా ఐటీ అధికారుల్లా సూట్లు, బూట్లు వేసుకుని ఖరీదై న కారులో వచ్చి అందినకాడికి దోచుకెళ్లారు. కొద్ది రోజుల క్రితం ఓ ఆస్తి విక్రయంతో భారీగా నగదు వచ్చి నట్లు తెలుస్తోంది. ఇది తెలుసుకున్న కేటుగాళ్ళు ఐటీ డ్రామాతో నగదు, బంగారం దోచుకెళ్ళినట్లు సమాచారం. సుమారు రూ.50లక్షల నగదు, 500 గ్రాము లు బంగారం చోరికి గురైందని బాధితులు చెబుతు న్నారు. ఇన్‌కమ్‌టాక్స్ అనే స్టిక్కరు ఉన్న కారుతో రావ డంతో నిజంగానే ఐటీ అధికారులని భావించారు. అయితే నగదు, బంగారు దోచుకున్న తర్వాత ఇంటికి అమర్చిన సీసీ పుటేజీలను ధ్వంసం చేశారు. ఇదంతా తెలిసినవారి పనేనని అనుమానిస్తున్నారు.

బాధితు లు, పోలీసుల వివరాల ప్రకారం నగరంలోని పాత గు ంటూరు ప్రగతినగర్లో నివాసం ఉంటు-న్న యర్రంశెట్టి కల్యాణి ఇంటికి కారులో గురువారం ముగ్గురు వ్య క్తులు వచ్చారు. తాము ఐటీ-అధికారులమని చెప్పి ఇం ట్లోకి వచ్చి సోదాలు నిర్వహించారు. ఆదాయపన్ను చెల్లించకుండా భారీగా బకాయి ఉన్నారంటూ ఆస్తిప త్రాలు, బంగారం, నగదు స్వాధీ నం చేసుకున్నారు. గుర్తింపు కార్డులు చూపించాలని కల్యాణి నిలదీయ డంతో ఆమెను తుపాకీతో బెదిరించి డబ్బు, బంగారం తీసుకుని ఆస్తి పత్రాలు అక్కడే వదిలేసి ముగ్గురు వ్యక్తులు కారులో పరారయ్యారు. వెంటనే బాధితు రాలు పాతగుంటూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నారు. సంఘటనా స్థలానికి క్లూస్‌టీం, డాగ్ స్క్వాడ్ చేరుకుని గుర్తింపు కోసం ప్రయత్నం చేస్తున్నారు. ఐటీ అధికారుల పేరుతో వచ్చిన వాహనం నెంబరు, ఎటు వైపు నుంచి వచ్చారు తదితర వివరాలను స్థానికుల ను అడిగి తెలుసుకుంటున్నారు. జిల్లా క్రైం అదనపు ఎస్పీ శ్రీనివాసరావు, తూర్పు డిఎస్పీ సీతారామయ్య, పాతగుంటూరు సీఐ ఎంవి సుబ్బారావు, ఎస్ఐ వెంక టావులు సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు. కొద్ది రోజుల క్రితం ఒక ఆస్తి విక్రయం చేయగా రూ.50లక్షల నగదు రావడంతో ఇంటిలోనే దాచినట్లు చెబుతున్నారు. ఆస్తి విక్రయ సమయంలో ఇదంతా గమనించి వ్యక్తులే ఈ వ్యవహారానికి పాల్పడినట్లు అనుమానిస్తున్నారు.

సీబీఐ విచారణకు హాజరైన ఎంపీ అవినాష్‌రెడ్డి

అమరావతి, ఫిబ్రవరి 24:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంచలనం రేకెత్తించిన మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో సీబీఐ విచారణకు కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి హాజరయ్యారు. హైదరాబాద్‌లోని కేంద్ర దర్యాప్తు సంస్థ కార్యాలయానికి న్యాయవాదులతో కలిసి వచ్చిన అవినాష్‌ను సీబీఐ అధికారులు విచారిస్తున్నారు. ఈ కేసులో అవినాష్ రెడ్డి చుట్టూ సీబీఐ ఇప్పటికే ఉచ్చు బిగించిన విషయం తెలిసిందే. సునీల్ యాదవ్ బెయిలు పిటిషన్ పై వేసిన కౌంటర్ అఫిడవిట్ లో అవినాష్ రెడ్డి కీలకమైన వ్యాఖ్యలు చేసిన సీబీఐ మరింత లోతుగా విచారణ చేస్తున్నట్లు తెలుస్తోంది. అటు అవి నాష్ విచారణ సందర్భంగా సీబీఐ కార్యాలయానికి వైసీపీ కార్యకర్తలు, ఆ యన అనుచరులు భారీగా తరలివచ్చారు.

జి-20 శిఖరాగ్ర సదస్సు నేపథ్యంలో సైన్స్-20 సదస్సుల నిర్వహణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24:జి-20 శిఖరాగ్ర సదస్సు నేపథ్యంలో సైన్స్-20 సదస్సుల నిర్వహణ సన్నాహాలను ఇవాళ కేంద్ర శాస్త్ర-సాంకేతిక మంత్రిత్వశాఖ, భూవిజ్ఞాన శాఖ, ప్రధాని కార్యాలయ, ప్రజా ఫిర్యాదులు-పెన్షనర్లు, అణుశక్తి-అంతరిక్ష శాఖల (స్వతంత్ర బాధ్యతగల) సహాయమంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అధ్యక్షతన జరిగిన ఉన్నతస్థాయి సంయుక్త సమావేశం సమీక్షించింది. ఈ సమావేశంలో కేంద్ర ప్రభుత్వ ముఖ్య శాస్త్రవిజ్ఞాన సలహాదారు డాక్టర్ అజయ్ కుమార్ సూద్; శాస్త్ర-సాంకేతిక -జీవ సాంకేతిక, సీఎస్ఐఆర్, ఎర్త్ సైన్సెస్, అంతరిక్ష-అణుశక్తిసహా ఆరు శాస్త్రవిజ్ఞాన మంత్రిత్వ శాఖలు/విభాగాల కార్యదర్శులు పాల్గొన్నారు. కాగా, హర్యానాలోని గురుగ్రామ్ లోగల లీలా హోటల్‌లో 2023 మార్చి 1 నుండి 3 వరకు 'అవినీతి నిరోధక కార్యాచరణ బృందం' (ఏసీడబ్ల్యూజీ) తొలి సమావేశ నిర్వహణకు డాక్టర్ జితేంద్ర సింగ్ నేతృత్వంలో సిబ్బంది-శిక్షణ విభాగం (డీఓపీటీ) పూర్తిగా సిద్ధమైంది.

భారత జి-20 అధ్యక్ష బాధ్యతల నిర్వహణ కాలంలో దాదాపు 40 సమావేశాలు, అనుబంధ కార్యక్రమాలు వరుసగా నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా జి-20 సైన్స్ సమావేశాల సన్నాహాలతోపాటు సైన్స్ అవార్డులు; విజ్ఞాన్ ప్రసార్, సంకల్ప్ సమావేశాలు ముగిశాక చేపట్టాల్సిన కొత్త కమ్యూనికేషన్ వ్యవస్థ స్వరూపం తదితరాలను కూడా నేటి సమావేశ చర్చనీయాంశాల్లో చేర్చారు. తన అధ్యక్షతన ఆరు శాస్త్రవిజ్ఞాన మంత్రిత్వశాఖలు, విభాగాలతో జరిగిన ఈ సమీక్ష సమావేశం ముగిసిన తర్వాత డాక్టర్ జితేంద్ర సింగ్ వివరాలు వెల్లడించారు. రాబోయే జి-20 శిఖరాగ్ర సదస్సు సంబంధిత బందోబస్తు గురించి అన్ని అంశాలపైనా కార్యక్రమాన్ని ఖరారు చేసినట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అలాగే శాస్త్రవిజ్ఞాన మంత్రిత్వ శాఖలకు అప

రైల్వే రక్షణ దళం, యు.ఐ.సి. సంయుక్తంగా నిర్వహించిన 18వ ప్రపంచ భద్రతా సదస్సులో "జైపూర్ ప్రకటన" ఆమోదం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24:రైల్వే రక్షణ దళం (ఆర్.పి.ఎఫ్), అంతర్జాతీయ రైల్వేల సంఘం (యు.ఐ.సి) సంయుక్తంగా నిర్వహించిన 18వ యు.ఐ.సి. ప్రపంచ రక్షణ సదస్సు, "జైపూర్ ప్రకటన" ఆమోదం తో ఈ రోజు ముగిసింది. "రైల్వే భద్రతా వ్యూహం: ప్రతిస్పందనలు, భవిష్యత్తు పై దృష్టి'' అనే ఇతివృత్తంతో నిర్వహించిన ఈ సదస్సులో రైల్వే భద్రతలో తాజా పరిణామాలు, ఉత్తమ పద్ధతుల గురించి ప్రపంచవ్యాప్తంగా ఉన్న నిపుణులు, వాటాదారులు, ప్రతినిధులు చర్చించారు.

ఈ సదస్సు చివరి రోజు గౌరవనీయులైన ప్రధానమంత్రి కి జాతీయ భద్రతా సలహాదారు శ్రీ పంకజ్ కుమార్ సింగ్ ప్రసంగించారు. ఎదురౌతున్న భద్రతా బెదిరింపులకు పరిష్కారాలను అభివృద్ధి చేయడానికి వీలుగా భాగస్వాములందరినీ ఒకచోట చేర్చడం కోసం యు.ఐ.సి. తో పాటు దానికి అనుబంధంగా ఉన్న విభాగాలు నిర్వహిస్తున్న పాత్రను ఆయన ఈ సందర్భంగా అభినందించారు. పిల్లలను రక్షించడం కోసం "ఆపరేషన్ నన్హే ఫరిష్తే", మహిళలు, పిల్లలను అక్రమ రవాణాదారుల బారి నుంచి రక్షించడానికి "ఆపరేషన్ ఏ.ఏ.హెచ్.టి." వంటి వివిధ కార్యక్రమాల ద్వారా భారతదేశంలో ప్రయాణీకుల భద్రతను పెంపొందించడంలో రైల్వే రక్షణ దళం పోషించిన అసాధారణ పాత్రను కూడా ఆయన ప్రత్యేకంగా అభినందించారు. మౌలిక సదుపాయాలు, కార్యకలాపాలు, ప్రయాణీకుల అనుభవాలతో సహా రైల్వే వ్యవస్థ లోని అన్ని అంశాలను పరిశీలించి, రైల్వే భద్రతకు అవసరమైన సమగ్ర పరిష్కారాలను అభివృద్ధి చేయడానికి కృత్రిమ మేధస్సు, 5-జి, సమాచార సాంకేతిక పరిజ్ఞానం వంటి కొత్త సాంకేతికతలను స్వీకరించాలని ఆయన పిలుపునిచ్చారు.

2022 జూలై నుంచి 2024 జూలై వరకు యు.ఐ.సి. భద్రతా సంస్థ ఛైర్మన్ గా కూడా బాధ్యతలు నిర్వహిస్తున్న రైల్వే రక్షణ దళం డైరెక్టర్ జనరల్ శ్రీ సంజయ్ చందర్, "జైపూర్ ప్రకటన" ను చదివి వినిపించారు. అంతర్జాతీయ రైల్వే సంస్థలు తమ దీర్ఘకాలిక లక్ష్యమైన భద్రత, రక్షణను సాధించడంలో సహాయపడే వినూత్న విధానాలను అన్వేషించడానికి వీలుగా, యు.ఐ.సి. కోసం ఒక కార్యాచరణ ప్రణాళికను ఈ ప్రకటనలో పొందుపరిచారు. 2025 నాటికి ఆసియా-పసిఫిక్, లాటిన్ అమెరికా, ఆఫ్రికా ప్రాంతీయ సమావేశాలను పూర్తిగా సక్రియం చేయడం ద్వారా ప్రపంచవ్యాప్తంగా మరింత సురక్షితంగా, భద్రత తో కూడిన రైలు వ్యవస్థను అందించడానికి యు.ఐ.సి. నిబద్ధతను ఈ ప్రకటన ప్రముఖంగా తెలియజేస్తుంది.

సదస్సు చివరి రోజు "యు.ఐ.సి. భద్రతా విభాగం కార్యకలాపాల తాజా సమాచారం'' అనే అంశం తో ప్రారంభమైంది. ఇందులో భాగంగా, వర్కింగ్ గ్రూప్ లపై ప్రెజెంటేషన్, సెక్యూరిటీ హబ్ పై వర్క్‌షాప్, సెక్యూరిటీ ప్లాట్ ఫారమ్ తదుపరి దశల గురించి వివరించారు. ఈ సదస్సులో యు.ఐ.సి. భద్రతా విభాగం అధిపతి శ్రీమతి మేరీ-హెలెన్ బోన్నో తో పాటు, యు.ఐ.సి. భద్రతా విభాగం సీనియర్ సలహాదారు శ్రీమతి దారియా కార్డెల్ పాల్గొని ప్రతినిధులకు, తాజా సమాచారాన్ని తెలియజేశారు. భవిష్యత్తులో యు.ఐ.సి. భద్రతా విభాగం కోసం ఉద్దేశించిన కీలక పాత్రను వారు ప్రముఖంగా పేర్కొన్నారు. అదేవిధంగా, అంతర్జాతీయ భద్రతా బెదిరింపులను పరిష్కరించి, పరిష్కారాలను అభివృద్ధి చేయడంలో రైల్వే రక్షణ దళం పోషిస్తున్న కీలక పాత్ర గురించి కూడా వారు నొక్కి చెప్పారు. "క్రైసిస్ మేనేజ్‌మెంట్ వర్కింగ్ గ్రూప్'' కు అధ్యక్షత వహించిన పోలెండ్ లోని పి.కె.పి. రైల్వే ప్రతినిధి శ్రీ జెర్జి ట్రోచా, సహ అధ్యక్షత వహించిన భారత రైల్వే రక్షణ దళం ప్రతినిధి ఆర్.పి.ఎఫ్. ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ మునావర్ ఖుర్షీద్ వర్కింగ్ గ్రూప్ ఆదేశాన్ని కూడా వివరించారు.

పోలాండ్ లోని వార్సాలో జరిగిన చివరి ప్రపంచ భద్రతా సదస్సు తర్వాత పునరావృతమైన ఒక వినూత్న విధానంలో భాగంగా, నాలుగు సదస్సుల్లో చర్చించిన విషయాలపై సర్వే నిర్వహించడం జరిగింది. భారతదేశంలోని జైపూర్ లో జరిగిన సదస్సు కు హాజరైన ప్రతినిధులతో పాటు, వినియోగదారులకు అత్యంత అనుకూలంగా ఉండే "స్లైడో" వేదిక ద్వారా దృశ్య మాధ్యమ విధానం ద్వారా ఆన్-లైన్ లో పాల్గొన్న వారితో ఈ సర్వే తీసుకోవడం జరిగింది. రైల్వే స్టేషన్లు, రైళ్లు, రైల్వే వ్యవస్థకు చెందిన ఇతర ముఖ్యమైన పరికరాలు, సామగ్రి భద్రతకు సంబంధించిన వివిధ అంశాలపై రూపొందించిన ప్రశ్నల ద్వారా ఈ సదస్సులో పాల్గొన్నవారందరి అభిప్రాయాలను, సూచనలను సేకరించడం జరిగింది.

యు.ఐ.సి. ప్రపంచ రక్షణ సదస్సు అద్భుతమైన విజయాన్ని సాధించింది, ప్రపంచవ్యాప్తంగా ఉన్న దేశాల నుండి పరిశ్రమ నిపుణులు, విధాన రూపకర్తలు, భాగస్వాములు కలిసి రైల్వే భద్రతా రంగంలో వారి జ్ఞానాన్ని, నైపుణ్యాన్ని ఒకరితో ఒకరు పంచుకున్నారు.

1922 సంవత్సరంలో ప్రారంభమైన యు.ఐ.సి. (యూనియన్ ఇంటర్నేషనల్ డెస్ కెమిన్స్) లేదా "ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ రైల్వేస్" ప్రధాన కార్యాలయం ప్యారిస్ లో ఉంది. ఇది రైలు రవాణా పరిశోధన, అభివృద్ధి, ప్రోత్సాహం కోసం రైల్వే రంగానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రపంచవ్యాప్త వృత్తి నైపుణ్య సంస్థ. ప్రాంతీయ / ప్రపంచవ్యాప్త అంశాలపై రైల్వే స్థానాన్ని రూపొందించడానికి ఏర్పాటైన యు.ఐ.సి. వర్కింగ్ గ్రూపులు, అసెంబ్లీలలో ఈ సంస్థ సభ్యులు క్రియాశీలక పాత్ర పోషిస్తారు. వర్కింగ్ గ్రూపుల్లో చురుగ్గా పాల్గొనడం అనేది ప్రపంచవ్యాప్త స్థాయిలో సమన్వయంతో రైల్వే రంగ ప్రాధాన్యత, అభిప్రాయాలను తెలియజేయడానికి, ప్రయోజనాలు పొందేందుకు ఒక ప్రత్యేక అవకాశం. వ్యక్తులు, ఆస్తితో పాటు, పరికరాలు, సామాగ్రి భద్రతకు సంబంధించిన విషయాల్లో ప్రపంచ రైలు రంగం తరపున విశ్లేషణ, విధానపరమైన నిర్ణయాలను అభివృద్ధి చేయడానికి, రూపొందించడానికి, యు.ఐ.సి. కి చెందిన భద్రతా విభాగం, అధికారం కలిగి ఉంది.

రైల్వే రక్షణ దళం (ఆర్.పిఎఫ్) గురించి :

రైల్వే రక్షణ దళం (ఆర్.పి.ఎఫ్) భారతదేశంలోని రైల్వే భద్రతా రంగంలో ప్రధాన రక్షణను, చట్టాన్ని అమలు చేసే సంస్థ. 1957 సంవత్సరంలో ఫెడరల్ ఫోర్స్ గా ఏర్పాటైన ఆర్.పి.ఎఫ్. రైల్వే ఆస్తి, ప్రయాణికులతో పాటు, ప్రయాణికులు సంచరించే ప్రాంతాల భద్రతకు బాధ్యత వహిస్తుంది. ఆర్.పి.ఎఫ్. సిబ్బంది దేశానికి సేవ చేస్తారు. "సేవా- హి- సంకల్ప్''- "సేవ చేయడానికి ఒక వాగ్దానం'' అనే నినాదంతో తమ విధినిర్వహణలో మమేకమై ఉంటారు. ఆర్.పి.ఎఫ్. ఇప్పుడు రైల్వే సంస్థతో పాటు, దాని వినియోగదారులు, వాటాదారుల పూర్తి భద్రతా అవసరాలకు చేదోడు వాదోడుగా ఉంటోంది. క్షేత్రస్థాయిలో సాధారణ అవసరాలకు సైతం అందుబాటులో ఉండే విధంగా వినూత్న పరిష్కారాలను కూడా ఆర్.పి.ఎఫ్. అందిస్తోంది. అత్యధిక మహిళా సిబ్బందితో ఆర్.పి.ఎఫ్., భారతదేశ సమాఖ్య శక్తిగా ప్రత్యేకతను కలిగి ఉంది.

ప్రీతి ఆరోగ్యం మెరుగుపడింది.. బాధ్యులెవరైనా ఉపేక్షించేది లేదు : మంత్రి సత్యవతి రాథోడ్

హైదరాబాద్, ఫిబ్రవరి 24: వరంగల్ ఎంజీఎంలో ఆత్మహత్యకు యత్నించిన పీజీ వైద్య విద్యార్థిని ప్రీతి ఆరోగ్యం మెరుగుపడిందని రాష్ట్ర మంత్రి సత్యవతి రాథోడ్ స్పష్టం చేశారు. నిమ్స్‌లో చికిత్స పొందుతున్న ప్రీతిని మంత్రి సత్యవతి శుక్రవారం పరామర్శించారు, ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఎక్మోపైనే ఆమెకు చికిత్స అందిస్తున్నట్లు డాక్టర్లు తెలిపారు.

ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ మీడియాతో మాట్లాడారు. ప్రీతి ఆత్మహత్యాయత్నం చేయడం బాధాకరమన్నారు. ప్రీతికి మెరుగైన వైద్యం అందుతోంది.. గత రెండు రోజుల కంటే పరిస్థితి మెరుగుపడిందని మంత్రి తెలిపారు. వరంగల్ ఎంజీఎంలో చోటు చేసుకున్న ఈ ఘటనపై ఇప్పటికే ప్రభుత్వం ఓ కమిటీని నియమించిందని పేర్కొన్నారు. బాధ్యులు ఎవరైనా ఉపేక్షించేది లేదని మంత్రి స్పష్టం చేశారు. వారికి తప్పకుండా శిక్ష విధిస్తామన్నారు. ప్రీతి ఆరోగ్యంపై గంట గంటకూ వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు నిమ్స్ వైద్యులతో సమీక్షిస్తున్నారని తెలిపారు. ఆమె త్వరగా కోలుకోవాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నాను. ప్రీతి కోలుకున్న అనంతరం పోలీసులు ఆమె వాంగ్మూలాన్ని నమోదు చేస్తారని మంత్రి సత్యవతి తెలిపారు.

జగిత్యాల జిల్లాలో దొంగల బీభత్సం..నాలుగు ఆలయాల్లో చోరీ

జగిత్యాల , ఫిబ్రవరి 24: జిల్లాలో దొంగలు బీభత్సం సృష్టించారు. ఒకేరోజు నాలుగు ఆలయాల్లో చోరీలకు పాల్పడడం కలకలం సృష్టిస్తోంది. రాయపట్నం గ్రామాల్లోని రెండు ఆలయాలతో పాటు, జగిత్యాల రూరల్ మండలంలోని పలాస పౌలస్తీశ్వర ఆలయం, కొండగటు ఆలయాల్లో గురువారం రాత్రి దొంగలు చోరీలకు పాల్పడ్డారు. కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి సన్నిధానంలో గురువారం అర్ధరాత్రి ముగ్గురు వ్యక్తులు చొరబడి చోరీకి పాల్పడ్డారు.

ఆలయంలో సుమారు 12 రకాల వస్తువులు 37 కిలోల 700 గ్రాముల వెండి వస్తువులు దొంగతనం జరిగినట్లు ఆలయ అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. సమాచారం తెలుసుకున్న మల్యాల పోలీసులు ఆలయంలోకి కేసు నమోదు చేసి ఆలయాన్ని పరిశీలించారు. డాగ్ స్క్వాడ్, క్లూస్ టీం, ఐటీకోర్, సాంకేతిక సిబ్బంది సహాయంతో నిందితుల ఆధారాల కోసం అన్వేషణ ప్రారంభించారు.

సిఎం జగన్‌పై చంద్రబాబునాయుడు సంచలన వ్యాఖ్యలు

గుంటూరు ఫిబ్రవరి 24 (ఎక్స్ ప్రెస్ న్యూస్):: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పై టిడిపి అధ్యక్షుడు, ఏపీ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. బాబాయ్‌ని చంపిన విధానం, ఆడిన నాటకం కూడా ఎవరూ ఊహించలేరని చంద్రబాబు అన్నారు. మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య జరిగిన రాత్రి అవినాష్ రెడ్డి ఇంట్లోనే వీళ్లందరూ ఉన్నారని సీబీఐ రిపోర్టు ప్రకారం తెలుస్తోందని చంద్రబాబు చెప్పారు. అక్కడే అందరూ ఉండి గొడ్డలి కూడా తెప్పిచ్చారని, అక్కడి నుంచి వెళ్లి రాత్రి వివేకాను చంపి మళ్లీ అవినాష్ ఇంటికే వచ్చారని, అవినాష్ రెడ్డి లోటస్ పాండ్‌కు ఫోన్ చేశాడని సీబీఐ దాఖలు చేసిన కౌంటర్‌లో ఉందని చంద్రబాబు వెల్లడించారు. ఫోన్ చేసి అన్ని అడిగిన తర్వాత నాటకానికి తెరతీశారని చంద్రబాబు ధ్వజమెత్తారు.వివేకాకు గుండెపోటు వచ్చిందని, రక్తపు వాంతులని నాటకం ఆడారని, ఒక నరహంతకుడికి ఓట్లు వేశారని చంద్రబాబు ధ్వజమెత్తారు. ఆ రోజు జగన్ వివేకా హత్యపై సీబీఐ విచారణ కోరారని, పేపర్ లో నారాసుర రక్తచరిత్ర అని రాశారని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పు చేసినా కూడా వేరే వాళ్లపై తప్పును వేశారని, భయంకరమైన ఆలోచన చేస్తుంటేనే కంపరం పుడుతుందని చంద్రబాబు మండిపడ్డారు. వివేకానందరెడ్డి వీళ్ల అధికారానికి అడ్డం వచ్చాడని, అవసరమైతే షర్మిలకు పార్లమెంట్ ఇవ్వండని, అవినాష్ రెడ్డికి జమ్మలమడుగు ఇవ్వమని గట్టిగా ఒత్తిడి పెంచుతున్నారని, ఆ అడ్డంకిని లేకుండా తొలగించుకోవాలని ఆ రాత్రి వివేకాను చంపేశారని, జగన్ ఇంటికి ఫోన్లు చేసి మాట్లాడుకున్న తర్వాత గుండెపోటు కింద చిత్రికరించి సాక్షి న్యూస్ లో వేసి ప్రచారం చేశారని చంద్రబాబు ఆరోపించారు. ఇప్పుడు కొత్త టెక్నాలజీ వచ్చిందని, జగన్ ఊహించి ఉండని తాను తగులుకుంటాడని చంద్రబాబు ఎద్దేవా చేశారు. కుట్రదారులు ఉన్నది, కుట్ర చేసిన తర్వాత వచ్చింది అవినాష్ రెడ్డి ఇంటికే అని అన్నారు. అక్కడి నుంచి లోటస్ పాండ్ కు ఫోన్ చేశారని చంద్రబాబు మండిపడ్డారు.

వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ శిఖర ప్రతిష్ట మహోత్సవం

వరంగల్, ఫిబ్రవరి 24:వరంగల్ జిల్లాలోని గీసుగొండ మండలంలో ప్రసిద్ధిగాంచిన కొమ్మాల శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన రాజగోపురం శిఖర ప్రతిష్ఠ మహోత్సవం శుక్రవారం వైభవంగా జరిగింది. శ్రీ శ్రీ శ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి వారి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుజడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి, మండలి వైస్ చైర్మన్ బండా ప్రకాశ్, స్థానిక ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా యాగశాలలో హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ రాజగోపురం శిఖర ప్రతిష్ఠాపన వేదపండితుల సమక్షంలో చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..సీఎం కేసీఆర్ వచ్చాకే దేవాలయాలకు పూర్వ వైభవం వచ్చిందన్నారు. 'యాదాద్రి మహిమాన్వితక్షేత్రంగా మారింది. ఇదే తరహాలో పాలకుర్తి నియోజకవర్గంలోని దేవాలయాలను కూడా పునరుద్ధరిస్తూ పూర్వ వైభవాన్ని తెస్తున్నాం. ఆధ్యాత్మిక, పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దుతున్నామని ' వెల్లడించారు.

ప్రజల్లో భక్తి ప్రపత్తులు పెరిగి, ప్రజల్లో సాత్విక లక్షణాలు పెంపొందాల్సిన అవసరం ఉందని, భక్తి భావంతో సమాజంలో శాంతిని నెలకొల్పవచ్చని అన్నారు. స్థానిక శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించాలని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును కోరగా సానుకూలంగా స్పందించారు. మాస్టర్ ప్లాన్ సంబంధిత అధికారులతో చేయించి ప్రతిపాదనలు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ, మండల నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

మార్చి 25 నుంచి సిపిఐ పాదయాత్ర.. కూనంనేని సాంబశివరావు

వరంగల్, ఫిబ్రవరి 24: వరంగల్ జిల్లా సమగ్రాభివృద్ధి, విభజన హామీల అమలుకై సిపిఐ ఈనెల 25 నుంచి పాదయాత్ర చేపడుతుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. శుక్రవారం హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో ఉమ్మడి వరంగల్ జిల్లా పార్టీ జిల్లా కార్యదర్శుల, ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అద్యక్షత వహించగా.. కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పాలక పార్టీలు విఫలం అయ్యాయని, హామీల అమలు కోసం ప్రజలను సమీకరించి పోరాడాలన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని, దేశాన్ని కార్పొరేట్ లకు తాకట్టు పెట్టి దివాళా తీయించిందన్నారు. మోడీ నమ్మిన బంటు ఆదానీకి ప్రభుత్వ రంగ సంస్థలను దోచి పెట్టారని, ఆదానీ కుంభకోణంపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

విపక్ష పార్టీల నాయకులపై సిబిఐ, ఈడీలను ప్రయోగిస్తున్న మోడీ ప్రభుత్వం ఆదానీపై ఎందుకు ప్రయోగించడం లేదని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంపై మోడీ ప్రభుత్వానిది సవతి తల్లి ప్రేమ అని, విభజన హామీలను అమలు చేయకుండా రాష్ట్రానికి, ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లాకు తీరని అన్యాయం చేశారన్నారు. వరంగల్ జిల్లా సమగ్రాభివృద్ధి, విభజన హామీల అమలుకై సిపిఐ ఈనెల 25 నుంచి పాదయాత్ర చేపడుతుందని తెలిపారు. మహబూబాబాద్ జిల్లా బయ్యారం నుండి ప్రారంభం కానున్న ఈ పాదయాత్ర ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా కొనసాగుతుందని, ఈ పాదయాత్రకు ప్రజలు సహకరించి విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, వరంగల్, జనగామ, మహబూబాబాద్ జిల్లాల కార్యదర్శులు మేకల రవి, సిహెచ్ రాజారెడ్డి, బి.విజయ సారథి, రాష్ట్ర నాయకులు తమ్మెర విశ్వేశ్వర రావు, పంజాల రమేష్, ఆదరి శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శులు షేక్ బాష్ మియా, తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, సీనియర్ నాయకులు మోతె లింగారెడ్డి, బుస్సా రవీందర్, దండు లక్ష్మణ్, మండ సదాలక్ష్మి, గుండె బద్రిబద్రి, తదితరులు పాల్గొన్నారు.

మంగళగిరి రైతు బజార్‌లో దళారుల రాజ్యం - ఎస్టేట్ ఆఫీసర్ దే పెత్తనం

అమరావతి, ఫిబ్రవరి 24: కూరగాయలను నేరుగా రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు బజార్లలో విక్రయించాలి. బయటి వ్యక్తులు దుకాణాల నిర్వహణకు అనుమతి లేదు. అయితే మంగళగిరి నిడమర్రు రోడ్డులోని రైతు బజార్ లో 23 దుకాణాలలో సగానికి పైగా ఏ మాత్రం వ్యవసాయానికి సంబంధం లేని వారు, దళారులు పాగా వేశారు. యదేచ్ఛగా కూరగాయల వ్యాపారం చేస్తున్నారు. పైగా ప్రభుత్వ నిర్దేశించిన ధరలకు అదనంగా వసూలు చేస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో రైతు బజార్ ఆదరణకు నోచుకోవడం లేదు.

ఎస్టేట్ ఆఫీసర్ దే పెత్తనం!

కాగా రైతు బజార్ పర్యవేక్షణ అధికారి గా కొనసాగుతున్న రమేష్ పై బహిరంగంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. లాంగ్ స్టాండింగ్ లో కొనసాగుతున్న సదరు అధికారి లంచాలు తీసుకుని దుకాణాలు ఏర్పాటు చేసుకునేందుకు అనుమతి ఇస్తున్నారని చెబుతున్నారు. ఒక్కో దుకాణ దారుని నుండి ప్రతి వారం రూ.250, దుకాణా లైసెన్స్ పొడిగింపుకు రూ.20 వేలు చొప్పున డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పచారి షాపు నుండి ఐదు పప్పు దినుసులను వేరు చేసి మరో షాపును ఏర్పాటు చేయించారని పైగా నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ ఉద్యోగి కుటుంబీకులకు దుకాణాన్ని కేటాయించారని అంటున్నారు. సదరు దుకాణం నడుపుకునే వ్యక్తి ఏపీఎస్పీ క్యాంపు వద్ద మరో చిన్న పాటి రైతు బజార్ ను ఏర్పాటు చేసి కొనసాగిస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది.

వాస్తవ ధరలనే మార్చేస్తారు

రైతు బజార్ లో విక్రయించే కూరగాయల ధరల వివరాలను ప్రతిరోజు ఉదయం పట్టిక రూపంలో ప్రదర్శిస్తారు. అయితే ఆ బోర్డు లో ఉన్న ధరలను సైతం మార్చి అధిక ధరలకు కూరగాయలను విక్రయిస్తున్నట్లు ప్రజల నుండి ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ఇంత జరుగుతున్నా పర్యవేక్షణ అధికారి పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇటీవల కాలంలో రైతు బజార్ లో జరిగే అక్రమాలపై జాయింట్ కలెక్టర్ కు ఫిర్యాదు అందింది.

ఏది ఏమైనా వచ్చినా ఆరోపణలపై ఉన్నతాధికారులు విచారించి బాధ్యులపై చర్యలు తీసుకుంటే రైతు బజార్ లు ఏర్పాటుచేసిన లక్ష్యం దారి తప్పకుండా ఉంటుంది.

దీనిపై ప్రభా న్యూస్ ప్రతినిధి రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్ రమేష్ ను వివరణ కోరగా ఆయన మాట్లాడుతూ గిట్టని వారు తనపై ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. తనపై వచ్చిన ఆరోపణల్లో వాస్తవం లేదని కొట్టిపారేశారు. రైతు బజార్ లో ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే కూరగాయలను అమ్ముతున్నారని అన్నారు

ప్రజలకు అందుబాటులో ప్రభుత్వ వైద్య సేవలు : ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నల్లగొండ, ఫిబ్రవరి 24: తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన పలు కార్యక్రమాల వల్ల ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. శుక్రవారం కట్టంగూర్ మండల కేంద్రంలో రూ.1.56 కోట్లతో నిర్మించనున్న ప్రైమరీ హెల్త్ సెంటర్ (ఖఊఅ) నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

ముఖ్యమంత్రి కేసీఆర్, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీష్ రావు నేతృత్వంలో వైద్య సేవలు గ్రామీణ ప్రజలకు మరింత మెరుగ్గా అందుబాటులోకి వచ్చాయి. దేశంలోనే ఉత్తమ వైద్య సేవలు అందిస్తున్న మూడవ రాష్ట్రంగా తెలంగాణను నీతి ఆయోగ్ గుర్తించడం గర్వకారణమ'ని అన్నారు. దేశంలో అతి తక్కువ మాతృ మరణాలు జరుగుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ మూడో స్థానంలో ఉన్నదని పేర్కొన్నారు.

రాష్ట్రంలో ప్రతీ లక్ష జనాభాకు 19 ఎంబీబీఎస్ సీట్లు, 7 పోస్ట్ గ్రాడ్యుయేట్ సీట్లతో దేశంలోనే రెండో స్థానంలో ఉందని' వెల్లడించారు. రాష్ట్రం ఏర్పడిన కొత్తలో కేవలం రాష్ట్రవ్యాప్తంగా 1400 ఆక్సిజన్ బెడ్లు ఉంటే వాటి సంఖ్యను 27,966 బెడ్లకు పెంచిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని పేర్కొన్నారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత జిల్లాకో మెడికల్ కాలేజీని ఏర్పాటు చేశారని తెలిపారు.

ఉమ్మడి రాష్ట్రంలో కేవలం మూడే డయాలసిస్ సెంటర్లు ఉంటే నేడు 104 డయాలసిస్ సెంటర్లను అందుబాటులోకి తెచ్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. నకిరేకల్ లో వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి రూ. 32.00 కోట్లు మంజూరు చేసుకొని పనులు కూడా ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



ఛత్రపతి శివాజీ ఆశయ స్ఫూర్తికి అనుగుణంగా సీఎం కేసీఆర్ పాలన : మంత్రి వేముల

నిజామాబాద్, ఫిబ్రవరి 24:భారతావని విముక్తి కోసం , ప్రజలు సుభిక్షంగా ఉండాలనే ఛత్రపతి శివాజీ అనుసరించిన విధానాలను స్ఫూరిగా తీసుకున్న సీఎం కేసీఆర్(అఓ బఅఖీ) వాటిని కొనసాగిస్తున్నారని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి (ఓతినితిబబివతీ ఎవఎబీశ్రీజీ) అన్నారు.

శుక్రవారం బాల్కొండ నియోజకవర్గంలో మంత్రి విస్తృతంగా పర్యటించారు. ముప్కాల్ మండల కేంద్రంలో లక్ష్మీ నరసింహ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన, వేల్పూర్ మండలం పడగల్ గ్రామంలో ఛత్రపతి శివాజీ (ఛత్రపతిలజీతీతి)మహారాజ్ విగ్రహ ఆవిష్కరణలో పాల్గొని మాట్లాడారు.

అఖండ భారతమే ధ్యేయంగా 10 మంది సైనికులతో బయలుదేరిన ఛత్రపతి శివాజీ చరిత్ర పుటల్లో నిలిచిపోయారని కొనియాడారు. శివాజీ స్ఫూర్తితో ఒక్కడే ప్రాణాలకు తెగించి తెలంగాణ రాష్ట్రం సాధించిన దార్శనిక నాయకుడు కేసీఆర్ అని ప్రశంసించారు. తెలంగాణలో నేడు పుష్కలంగా సాగు నీరు, కరెంట్, పాడి పంటలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని వెల్లడించారు.

తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వల్ల వస్తున్న మార్పు పై ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలని కోరారు. అనంతరం మంత్రి వివిధ కార్యక్రమంలో పాల్గొన్నారు. మంత్రి వెంట పలువురు అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు పాల్

భారతదేశంలో డిజిటల్ అక్షరాస్యత, నైపుణ్యాభివృద్ధిని పెంపొందించే దిశగా ఒప్పందం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24:భారత దేశంలో డిజిటల్ అక్షరాస్యత మరియు నైపుణ్యాభివృద్ధిని పెంపొందించడానికి కామన్ సర్వీస్ సెంటర్ ఈ-గవర్నెన్స్ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ అనుబంధ సంస్థ సీఎస్సీ అకాడమీ, మరియు ఎన్ఐఈఎల్ఐటీ (నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ) ఒక అవగాహన ఒప్పందం (ఎంఓయు)పై సంతకం చేశాయి. డిజిటల్ అక్షరాస్యతను ప్రోత్సహించి, భారతదేశంలోని యువతకు ఉపాధి అవకాశాలను కల్పించే కార్యక్రమాలను సంయుక్తంగా అభివృద్ధి చేయడానికి, వాటిని అమలు చేయడానికి రెండు సంస్థల మధ్య దీర్ఘకాలిక భాగస్వామ్యాన్ని నెలకొల్పడం ఈ ఎంఓయు లక్ష్యం. ఈ అవగాహన ఒప్పందం కింద, సీఎస్సీ అకాడమీ మరియు ఎన్ఐఈఎల్ఐటీ సాంకేతికత యొక్క వివిధ రంగాలలో శిక్షణా కార్యక్రమాలను అభివృద్ధి చేయడానికి మరియు అమలు చేయడానికి కలిసి పని చేస్తాయి. ఇవి కాకుండా నైపుణ్య అభివృద్ధి, వర్చువల్ అకాడమీ, అక్రిడిటేషన్, ఫెసిలిటేషన్ సెంటర్, ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్, డిజిటల్ మరియు ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్, కంటెంట్ మరియు పరస్పర భాగస్వాములు, ఎన్జీఓలకు ధ్రువపత్రాలు మరియు మద్దతును అందించడం ఈ ఒప్పందంలో భాగంగా ఉండనున్నాయి. సహకారం గురించి మాట్లాడుతూ.. ఎన్ఐఈఎల్ఐటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ మదన్ మోహన్ త్రిపాఠి మాట్లాడుతూ, ''భారతదేశంలో డిజిటల్ అక్షరాస్యత సమాజాన్ని సృష్టించాలి అనే మా లక్ష్యాన్ని సాధించే దిశలో సీఎస్సీ అకాడమీతో ఎమ్ఓయు ఒక ముఖ్యమైన ముందడుగు. ఈ భాగస్వామ్యం మాకు ఒక అవకాశాన్ని అందిస్తుంది. విస్తృతంగా దేశ యువతను చేరుకోవడానికి మరియు 21వ శతాబ్దానికి అవసరమైన కొత్త నైపుణ్యాలను పొందడంలో వారికి సహాయపడుతుంది.'' ఈ సందర్భంగా సీఎస్సీ ఎస్పీవీ సంస్థ ఎండీ మరియు సీఈఓ శ్రీ సంజయ్ కుమార్ రాకేష్ మాట్లాడుతూ.. ''భారతదేశంలో డిజిటల్ అక్షరాస్యత మరియు నైపుణ్యాభివృద్ధిని ప్రోత్సహించడానికి సమాచార సాంకేతిక రంగంలో ఒక ప్రధాన సంస్థ అయిన ఎన్ఐఈఎల్ఐటీతో సహకార జట్టుకట్టడం మాకు సంతోషంగా ఉంది. ఈ భాగస్వామ్యం ద్వారా, దేశంలో డిజిటల్ ఆర్థిక వ్యవస్థ వృద్ధికి దోహదపడే నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తిని సృష్టించడం మా లక్ష్యం.'' ఈ అవగాహన ఒప్పందం సంతకాల కార్యక్రమంలో డైరెక్టర్ జనరల్ డాక్టర్ మదన్ మోహన్ త్రిపాఠి, రిజిస్ట్రార్ శ్రీ రామ్ ప్రకాష్ పాండే, అడిషనల్ డైరెక్టర్ శ్రీమతి శీతల్ చోప్రా, ఎన్ఐఈఎల్ఐటీ సంస్థ సైంటిస్ట్-సి లలిత్ దాబీ మరియు సీఎస్సీ ఎస్పీవీ సంస్థ సీఈఓ మరియు ఎండీ శ్రీ సంజయ్ కుమార్ రాకేష్, సీఎస్సీ అకాడమీ సీఈఓ డా. రిషికేష్ పాటంకర్, సీఎస్సీ ఎస్పీవీ సంస్థ అసిస్టెంట్ మేనేజర్ డాక్టర్. త్రిప్తి జైన్ తో సహా రెండు సంస్థల సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

సీఎస్సీ అకాడమీ గురించి: సీఎస్సీ అకాడమీ అనేది కామన్ సర్వీస్ సెంటర్ (సీఎస్సీ ఎస్పీవీ) యొక్క అనుబంధ సంస్థ మరియు భారతదేశంలోని గ్రామీణ యువతకు డిజిటల్ అక్షరాస్యత మరియు నైపుణ్యాభివృద్ధి శిక్షణను అందిస్తోంది. దేశంలో డిజిటల్ అవగాహన విభజనను తగ్గించడం మరియు గ్రామీణ ప్రజలకు ఉపాధి అవకాశాలను సృష్టించడం ఈ సంస్థ లక్ష్యం.

ఎన్ఐఈఎల్ఐటీ గురించి: ఎన్ఐఈఎల్ఐటీ (నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ) అనేది ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో ఒక ప్రధానమైన సంస్థ మరియు ఇది భారత ప్రభుత్వంలోని ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖతో అనుబంధంగా ఉంది. సంస్థ వివిధ సాంకేతిక రంగాలలో శిక్షణ మరియు ధృవీకరణ కార్యక్రమాలను అందిస్తుంది మరియు భారతదేశంలో డిజిటల్ అక్షరాస్యత సమాజాన్ని సృష్టించడం లక్ష్యంగా పెట్టుకుంది.

సూర్యాపేట జిల్లాలో దొంగ అరెస్ట్.. 23.3 తులాల బంగారం సీజ్

సూర్యాపేట, ఫిబ్రవరి 24: సూర్యాపేట జిల్లాలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ఓ దొంగను చింతలపాలెం పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. దొంగ నుంచి రూ. 13.5 లక్షల విలువ చేసే 23.3 తులాల బంగారం ఆభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

సూర్యాపేట ఎస్పీ ఎస్ రాజేంద్ర ప్రసాద్ కథనం ప్రకారం.. జిల్లా పరిధిలోని దొండపాడు వద్ద శుక్రవారం ఉదయం పోలీసులు తనిఖీలు నిర్వహించారు. అయితే చింతలపాలెం పరిధిలోని ఎర్రకుంట తండాకు చెందిన వాంకుడోతు నాగరాజు(26) వద్ద 23.3 తులాల బంగారాన్ని పోలీసులు గుర్తించి, అతన్ని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అతన్ని విచారించగా, బంగారు ఆభరణాలను దొంగతనం చేశానని, వాటిని విక్రయించేందుకు ఎన్టీఆర్ జిల్లాలోని జగ్గయ్యపేటకు వెళ్తున్నట్లు పోలీసులకు నాగరాజు తెలిపాడు.

చింతలపాలెం, దొండపాడు, దొంగతనాలకు పాల్పడుతున్నాడు. చింతలపాలెం, దొండపాడు, తుమ్మూరం, ఎర్రకుంట తండా, నక్కగూడెంలో జనవరి 2 నుంచి ఫిబ్రవరి 17వ తేదీ వరకు నాగరాజు దొంగతనాలు చేసినట్లు పోలీసుల విచారణలో తేలింది. తాళం వేసి ఉన్న ఇండ్లను లక్ష్యంగా చేసుకుని, నాగరాజు చోరీలు చేస్తున్నట్లు వెల్లడైంది. దొంగతనం కేసులో నాగరాజు ఇటీవలే జైలుకు వెళ్లి వచ్చాడని ఎస్సీ తెలిపారు.

నాలుగు నెలలుగా సైఫ్ వేధింపులు - మనస్థాపంతో ప్రీతి ఆత్మహత్యాయత్నం

వరంగల్, ఫిబ్రవరి 24:కెఎంసి మెడికల్ కళాశాల పీజీ వైద్యవిద్యార్థిని ప్రీతిని సీనియర్ విద్యార్థి సైఫ్ వేధింపులకు గురిచేశాడని , మనస్థాపంతోనే ఆమె ఆత్మహత్యకు యత్నించిందని వరంగల్ పోలీస్ కమిషనర్ రంగనాథ్ వెల్లడించారు.. నిందితుడు సైఫ్ పై ర్యాగింగ్ కేసుతో పాటు, ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు చెప్పారు.. వరంగల్ లో సిపి మీడియాతో మాట్లాడుతూ, కేసు వివరాలు తెలిపారు.. ఇతర విద్యార్థులతో కలిసి ప్రీతిని వాట్సాప్ గ్రూపుల్లో సైఫ్ టార్గెట్ చేసినట్లు గుర్తించామని సీపీ తెలిపారు. వాట్సప్ గ్రూపుల్లో అవమానకరంగా మెసేజ్‌లు పెట్టి వేధించడం కూడా ర్యాగింగ్ కిందకు వస్తుందన్నారు. కేసును పక్కదోవ పట్టిస్తున్నారనే ఆరోపణల్లో నిజం లేదని, ఇలాంటి తప్పుడు ప్రచారం వల్ల విచారణపై ప్రభావం పడుతుందని అన్నారు. సైఫ్ వేధించినట్లుగా ఆధారాలు లభియాని చెప్పారు. సేకరించిన ఆధారాల ద్వారా సైఫ్‌ను అరెస్ట్ చేసినట్లు సీపీ రంగనాథ్ తెలిపారు.

సిపి మాట్లాడుతూ, 'నాలుగు నెలలుగా ప్రీతిని సైఫ్ వేధిస్తున్నాడు. కేస్ షీట్ విషయంలో ప్రీతిని అవమానించేలా మాట్లాడాడు. దీనిపై ఈ నెల 18న వాట్సాప్ గ్రూపులో ప్రీతిని అవమానించేలా పోస్టులు పెట్టాడు. ఈ పోస్టులపై ప్రీతి సైఫ్‌ను పర్సనల్‌గా ప్రశ్నించింది. తనను ఉద్దేశించి వ్యక్తిగతంగా చాట్ చేయడం సరికాదని.. ఏదైనా ఉంటే హెచ్‌వోడీల దృష్టికి తీసుకెళ్లాలని చెప్పింది. అతడు తనను టార్గెట్ చేసి వేధిస్తున్నాడని స్నేహితులతో చేసిన చాటింగ్‌లో ప్రీతి పేర్కొంది. బ్రెయిన్ లేదంటూ సైఫ్ హేళన చేస్తూ మాట్లాడుతున్నాడని ఆమె ఆవేదన చెందింది. మొదట్నుంచీ సైఫ్ వల్ల ప్రీతి ఇబ్బందిగా భావించింది. గత ఏడాది డిసెంబర్ 6న రెండు మూడు సార్లు చిన్న ఘటనలు చోటు చేసుకున్నాయి. సీనియర్లను జూనియర్లు సార్ అని పిలవాలనే కల్చర్ అక్కడుంది. ఈ నెల 20వ తేదీన వేధింపుల గురించి తల్లిదండ్రులకు ప్రీతి చెప్పింది. 21వ తేదీన కాలేజీ యాజమాన్యం ప్రీతి, సైఫ్‌ను పిలిచి విచారించింది. అయినా అతని తీరు మారలేదు. మంగళవారం తెల్లవారు జామున ప్రీతి ఆత్మహత్యాయత్నం చేసుకుంది' అని వివరించారు. కళాశాలలో సీనియర్ విద్యార్థి సైఫ్ తనను వేదిస్తున్నాడని రైల్వే ప్రొటక్షన్ పోర్స్ లో ఎఎస్ ఐ గా పనిచేస్తున్న తండ్రికి ఫిర్యాదు చేసింది ప్రీతి.. తండ్రి పోలీస్ ఉద్యోగి కావడంతో తనకు తగిన రక్షణ లభిస్తుందని ఆశించింది.. ప్రీతి చెప్పిన విషయాలను

వరంగల్ ఏసీపీ బోనాల కిషన్ కు తండ్రి నరేందర్ వాట్స ప్ ద్వారా సమాచారం అందించాడు.. అయితే అటువైపు నుంచి ఎటువంటి సమాధానం రాకపోవడంతో ఆదే విషయాన్నికుమార్తె ప్రీతికి తెలిపాడు తండ్రి.. అంతే కాకుండా సైఫ్ హోం మంత్రి మహమూద్ అలీ మద్దతు కూడా ఉండవచ్చంటూ తెలిపాడు.. దీంతో పోలీసుల నుంచి ఎటువంటి సహకారం లభించదని భావించిన ప్రీతి మోతాదు మించిన క్లోరో ఫాం ను ఇంజక్షన్ ద్వారా ఎక్కించుకుని ఆత్మహత్యకు యత్నించిందని కుటుంబ సభ్యులు భావిస్తున్నారు.. ఫిర్యాదు చేసిన వెంటనే పోలీసులు స్పందించి ఉంటే ఈ ఘటన జరిగేది కాదని అంటున్నారు.

అమృత్ 2 పథకం క్రింద మంగళగిరికి రూ.51 కోట్లు నిధులు

అమరావతి, ఫిబ్రవరి 24: ఫిబ్రవరి 24 ప్రభ న్యూస్- కేంద్ర ప్రభుత్వం అమృత్-2 పథకానికి మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ ను ఎంపిక చేసిందని ఇందుకు రూ.51 కోట్లు కేటాయించిందని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే) అన్నారు. మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ అభివృద్ధికి 2023-24 బడ్జెట్ ఆమోద సమావేశాన్ని శుక్రవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించారు. సమావేశానికి కమిషనర్ శారదా దేవి అధ్యక్షత వహించారు. ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి అధికారులతో మంగళగిరి అభివృద్ధి పై చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే ఆర్కే మీడియాతో మాట్లాడుతూ, మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థగా ఆవిర్భవించిన తర్వాత రూ.344 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన తొలి బడ్జెట్ ను ఆమోదించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఇప్పటికే ఏఐబి స్కీం క్రింద మంగళగిరి లో మెగా కన్ స్ట్రక్షన్స్ నేతృత్వంలో పైప్ లైన్ నిర్మాణం జరుగుతోందని, ఇక అమృత్-2 క్రింద త్రాగునీటి ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే ప్రజలకు నిరంతర నీటి సరఫరా సులభతరం అవుతుందని అన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ అభివృద్ధికి రూ.135 కోట్లు మంజూరు చేశారని గుర్తు చేశారు. నగర పరిధిలో రోడ్లు డ్రైన్లు త్రాగునీటి పైప్లైన్లు పార్కులు తదితర నిర్మాణాలు చేపట్టినట్లు చెప్పారు.

పాత మంగళగిరి మీదగా హైవేను కలుపుతూ

ట్రాఫిక్ సమస్య పరిష్కార చర్యల్లో భాగంగా మంగళగిరి లోని గౌతమ బుద్ధ రోడ్డు నుండి పాత మంగళగిరి మీదుగా జాతీయ రహదారిని కలుపుతూ, రహదారిని విస్తరిస్తే బస్సులు ఆటోల రాకపోకల రద్దీ తగ్గుతుందని ఎమ్మెల్యే ఆర్కే తెలిపారు. ఇందుకోసం నగరపాలక సంస్థ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు.

బాగవతుల వారి వీధి విస్తరణ విషయంలో వెనక్కు తగ్గేది లేదు

నగరపాలక సంస్థ కార్యాలయం ఎదురుగా ఉన్న భాగవతుల వారి వీధి రహదారి విస్తరణ విషయంలో ఏ మాత్రం వెనక్కు తగ్గేది లేదని ఎమ్మెల్యే ఆర్కే స్పష్టం చేశారు. కొందరు న్యాయస్థానాన్ని ఆశ్రయించినందున భూ సేకరణ కు వెళ్లాలని న్యాయస్థానం తెలిపిందని అయినప్పటికీ టీడీఆర్ బాండ్లు ఇచ్చి ఒప్పించాలని మరో ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. అయినప్పటికీ సఫలీకృతం కాకపోతే భూ సేకరణకు వెళ్తామని ఇందుకు నిధులు కూడా కేటాయించే యోచనలో ఉన్నట్లు చెప్పారు. ఈ రహదారి తో పాటు తెనాలి రోడ్డు విస్తరణ పూర్తయితేనే మంగళగిరిలో ట్రాఫిక్ సమస్య కొంతైనా తగ్గుతుందని చెప్పారు. పాత బస్టాండ్ వద్ద నిర్మాణం జరుగుతున్న చేనేత బజార్ భవన నిర్మాణం ఏప్రిల్ నాటికి 5 అంతస్తులు పూర్తవుతుందని పేర్కొన్నారు. మంగళగిరిలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు ప్రభుత్వం రూ. 50 కోట్లు కేటాయించిందని పోలీస్ శాఖ సూచించిన ప్రకారం త్వరలో నగరం మొత్తం సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఇంటి పన్నుల బకాయిలను త్వరితగతిన వసూలు చేసి ఆదాయం పెంచుకోవడం ద్వారా అభివృద్ధికి నిధులు సమకూర్చుకో వాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల నుండి రావాల్సిన పన్ను బకాయిలపై దృష్టి పెట్టాలని సూచించారు. ఇంటి పన్నులు ఖాళీ స్థలాలకు పన్నులు కోసం వచ్చేవారిని తిప్పుకోకుండా త్వరితగతిన పన్నులు వేయాలని ఎమ్మెల్యే అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ కమిషనర్ శారదా దేవి, అడిషనల్ కమిషనర్ హేమమా లిని, అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మీపతి డిఈ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ప్రైవేటీకరణకు రూట్ మ్యాప్ సిద్ధం ..కేంద్రంపై మంత్రి జగదీశ్‌రెడ్డి ఫైర్

సూర్యాపేట, ఫిబ్రవరి 24: విద్యుత్ ప్రైవేటీకరించేందుకు(జూనీలివతీ జూతీతిలజీబితిళిజీబితినీని) కేంద్రం రూట్ మ్యాప్ సిద్ధం చేసిందని మంత్రి జగదీశ్‌రెడ్డి ప్రధాని మోదీ(ఖతీతివవ ఓతినితిబబివతీ ఓనీతతి) సర్కార్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రైవేటు సంస్థల డిమాండ్ మేరకే వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగించాలంటూ కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాల మీద ఒత్తిడి తెస్తుందని విరుచుకు పడ్డారు. సూర్యాపేట కు చెందిన పలువురు కాంగ్రెస్ నేతలు శుక్రవారం మంత్రి సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మోదీ సర్కార్ ప్రభుత్వ రంగసంస్థలను తమ తాబేదారులకు కట్టబడుతుందని దుయ్యబట్టారు. మోదీ పాలనలో అనుచరులకు ప్రభుత్వ ఆస్తులు దోచి పెట్టడం మినహా సామాన్య ప్రజలకు ఒరగ బెట్టిందేమి లేదని ఆరోపించారు. బీజేపీ(ఇతీజూ) గల్లీ నాయకులు అవగాహన లేక అజ్ఞానంతో తప్పుడు ప్రచారానికి దిగ జారుతున్నారని పేర్కొన్నారు. తెలంగాణాలో వ్యవసాయ పంపు సెట్లకు మీటర్లు పెట్టె ప్రసక్తేలేదని ముఖ్యమంత్రి కేసీఆర్ (అఓ ఐఐఖీ) చెప్పిన మాటలను మంత్రి మరోసారి ఉటంకించారు.

పెరిగిన డిమాండ్ కనుగుణంగా విద్యుత్ సరఫరాకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన వెల్లడించారు. మార్చి నెలలో ఉండే విద్యుత్ పీక్ 15,000 మెగావాట్ల డిమాండ్ ఫిబ్రవరి చివరివారంలో ఉందని అన్నారు. కేంద్రం, ఎన్‌టీపీసీ నిర్లక్ష్యం కారణంగా ఏర్పడ్డ విద్యుత్ సరఫరా లో అవరోధాన్ని సీఎం కేసీఆర్ ఆదేశాలతో అధిగమించామని స్పష్టం చేశారు. పెరుగుతున్న డిమాండ్ కనుగుణంగా విద్యుత్ కొనుగోలు చేసి సరఫరా చేసేందుకు అవసరమైన ట్రాన్స్ మిషన్ లైన్స్, ట్రాన్స్‌ఫార్మర్స్, డిస్ట్రిబ్యూటరీ లైన్స్ సిద్ధం చేశామని వెల్లడించారు.

సంస్కృతిపై తొలి జి20 వర్కింగ్ గ్రూప్ సమావేశపు (సిడబ్ల్యుజి) ప్రారంభ సెషన్ మధ్యప్రదేశ్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24:సంస్కృతిపై తొలి జి20 వర్కింగ్ గ్రూప్ సమావేశపు (సిడబ్ల్యుజి) ప్రారంభ సెషన్ గురువారం మధ్యప్రదేశ్, ఖజురాహోలోని మహారాజ్ ఛత్రసాల్ కన్వెన్షన్ సెంటర్ (ఎంసిసిసి)లో ప్రారంభమైంది. ఈ సెషన్‌ను ఉద్దేశించి సామాజిక న్యాయం, సాధికారత మంత్రి డాక్టర్ వీరేంద్ర కుమార్, సాంస్కృతిక శాఖ సహాయ మంత్రి శ్రీమతి మీనాక్షీ లేఖీ ప్రసంగించారు.

సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులను ఉద్దేశించి ప్రసంగిస్తూ నిలకడైన, సమ్మిళిత వధాన్ని సృష్టించేందుకు మన దేశాలు, సమాజాల మధ్య బంధాలను ఏర్పరిచేందుకు సంస్కృతి ఒక వేదిక అని డాక్టర్ వీరేంద్ర కుమార్ అన్నారు. జి20 ఎజెండాలో సంస్కృతిని సమగ్ర అంశంగా పొందుపరచడం అనేది ఒక కీలక విజయమని, ఆర్థిక వృద్ధి, సామాజిక ఐక్యత, పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహించేందుకు సంస్కృతి ఒక బలమైన పరికరం కాగలదని కేంద్ర మంత్రి అభిప్రాయ పడ్డారు. అంతేకాకుండా, నేడు ప్రపంచం ఎదుర్కొంటున్న సంక్లిష్ట సవాళ్ళను పరిష్కరించేందుకు అత్యంత అవసరమైన అంతర్ సాంస్కృతిక అవగాహనను, సహకారాన్ని పెంపొందించేందుకు కూడా ఇది తోడ్పడుతుందని అన్నారు.

నిలకడైన జీవన ప్రచారం కోసం కల్చర్ ఫర్ లైఫ్ (జీవితం కోసం సంస్కృతి) అన్న భావనపై భారత్ జి20 సాంస్కృతిక విధానాన్ని నిర్మించడం జరిగిందన్నారు. ఈ భావన నీటి నిర్వహణ, నీటి పరిరక్షణ, పర్యావరణ అనుకూల వ్యవసాయ పద్ధతుల వంటి సుసంపన్నమైన భారత సాంస్కృతిక వారసత్వంలో లోతుగా పాతుకుపోయిన నిలకడైన జీవన విధానాలను ప్రోత్సహించాలని భావిస్తోంది. వసుధైక కుటుంబకం - ఒక భూమి, ఒక కుటుంబం, ఒక భవిష్యత్తు అన్న 2023 జి20 ఇతివృత్తం ప్రపంచవ్యాప్తంగా న్యాయమైన, బాధ్యతాయుతమైన, సంపూర్ణమైన, నిలకడైన అభివృద్ధి కోసం కృషి అనే గంభీరమైన సందేశాన్ని అందిస్తుందని కేంద్రమంత్రి వివరించారు.

జి20లో సాంస్కృతిక వర్కింగ్ గ్రూప్ అన్నది దేశాల మధ్య వారధిగా పని చేయడమే కాక, సంస్కృతి మనందరినీ అనుసంధానం చేస్తుంది కనుక మానవ కృషిని, మానవతను సాంస్కృతిక కోణం నుంచి చూస్తుందని తన ప్రసంగంలో శ్రీమతి మీనాక్షీ లేఖీ పేర్కొన్నారు. ప్రస్తుత కాలంలో, జెండర్ హక్కులు, మహిళల సమానవత్వంపై ఉద్ఘటిస్తున్నారని, కానీ హరప్పా కాలానికి చెందిన డాన్సింగ్ గర్ల్ (నాట్యం చేస్తున్న యువతి) కాంస్య విగ్రహం ఈ జెండర్ సమానత్వం అంటే ఏమిటనే విషయాన్ని స్పష్టంగా ప్రదర్శిస్తుందని అన్నారు. అంటే, మన దేశంలో కొన్ని వేల ఏళ్ళకిందటే జెండర్ సమానత్వం అనేది ఉందని, మహిళలకు గుర్తింపు, దేవతలుగా, శక్తి రూపాలుగా కొలవడం అనేది ఉందని మంత్రి వివరించారు. భారతీయ సంస్కృతిని మరింత లోతుగా వివరిస్తూ, నేడు ప్రపంచం ఎదుట సవాళ్ళుగా నిలిచిన మహిళల సమానత్వానికి, పర్యావరణ పరిరక్షణ, నిలకడకు భారతీయ ఆచారవిచారాలు ఎప్పుడూ అండగా ఉన్నాయని చెప్పారు. నిధుల తరలింపు మార్గంలో గల ప్రతిబంధకాలపై జి20 వర్కింగ్ గ్రూప్ చర్చించాలని శ్రీమతి మీనాక్షీ లేఖీ అన్నారు. ఈ నిధులు మానవ నిధులని, ఇవి ఆర్థిక దృష్టికోణం నుంచి మాత్రమే కాక దేశ సాంస్కృతిక ఆచారవ్యవహారాలకు అనుసంధానమైన ఈ నిధులు కీలకమని అన్నారు. అందుకు అనుగుణంగానే, .ఇ20 దేశాలు చర్చలకు అతీతంగా ముందుకు వెళ్ళి, ఒక దేశం నుంచి తీసుకువెళ్ళిన పురాతన వస్తువులను ఆ దేశానికి అప్పగించేందుకు మార్గాన్ని సుగమం చేసే కార్యాచరణ ప్రణాళికను రూపొందించాల్సిన అవసరముందన్నారు.

కోవిడ్ సమయంలో సాంస్కృతిక మార్గాలు అన్నీ మూసుకుపోవడంతో సాంస్కృతిక రంగం సవాళ్ళను ఎదుర్కొందని సాంస్కృతిక శాఖ కార్యదర్శి శ్రీ గోవింద్ మోహన్ పేర్కొన్నారు. పర్యావరణ మార్పు ఈ రంగాన్ని మరింత బలహీనం చేయడం వల్ల, మన ఉమ్మడి వారసత్వాన్ని పరరక్షించేందుకు అందరూ కలసిన పని చేయడం అత్యావశ్యమని అన్నారు. సంస్కృతి అనేది ప్రధానంగా బలహీన రంగాన్ని కలుపుకుపోయేందుకు ఒక గొప్ప సాధనంగా పని చేస్తుందని, జి20లో ఈ అంశాన్ని చేర్చడం అన్నది ఈ రంగం ఎదుర్కొంటున్న అనేక సవాళ్ళను ఎదుర్కొనడానికి ఎంతగానో తోడ్పడుతుందని కార్యదర్శి ఉద్ఘాటించారు.

భారత దేశానికి విజయవంతంగా తీసుకువచ్చిన సాంస్కృతిక వారసత్వానికి సంబంధించిన ఆస్తులలో ఎంపిక చేసిన సాంస్కృతిక ఆస్తుల ద్వారా రీ (అడ్)డ్రెస్ః రిటర్న్ ఆఫ్ ట్రజర్స్ అన్న ప్రదర్శనను సాంస్కృతిక ఆస్తులను తిరిగి తెచ్చుకునేందుకు స్ఫూర్తి, అవసరం, భవిష్యత్తు పై 22 ఫిబ్రవరిన మధ్యప్రదేశ్, ఖజురాహోలోని మహారాజా ఛత్రశాల కన్వెన్షన్ సెంటర్‌లో ప్రారంభించారు. హోలోగ్రామ్ సహా అత్యాధునిక సాంకేతిక తోడ్పాటుతో, ప్రాచీన నిధులను తిరిగి తీసుకురావడంలో ఎదురయ్యే వివిధ అంశాలను, సవాళ్ళను పట్టి చూపారు. ఈ ప్రదర్శనలో వరాహ, డాన్సింగ్ గణేష అమీన్ పిల్లర్, టెర్రకోటా యక్ష, ఆంత్రోమార్ఫిక్ ఫిగర్, ఖజురాహోకు చెందిన పారెట్ లేడీ సహా 26 అమూల్యమైన వస్తువులను భౌతికంగా ప్రదర్శించారు.

సంస్కృతిపై తొలి జి20 వర్కింగ్ గ్రూప్ (సిడబ్ల్యుజి)లో నాలుగు వర్కింగ్ గ్రూపు సెషన్లు ఉంటాయి. ఇందులో జి20 సభ్య దేశాలు, అంతర్జాతీయ సంస్థలతో పాటు సాంస్కృతిక మంత్రిత్వ శాఖ అధికారులు పాలుపంచుకుంటారు. ఫిబ్రవరి 25 వరకు జరుగనున్న ఈ సమావేశ కాలంలో ఖజురాహో డాన్స్ ఫెస్టివల్ సాంస్కృతిక ప్రదర్శనలు సహా అనేక సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

కాక్లియర్ ఇంప్లాంటేషన్ సర్జరీలలో మణిపాల్ హస్పిటల్ రికార్డు

అమరావతి, ఫిబ్రవరి 24: ఆంధ్రప్రదేశ్ వైద్యరంగ చరిత్రలో మణిపాల్ హస్పిటల్ విజయవాడ మరో అరుదైన ఘనత సాధించింది. కేవలం ఒక్క ఏడాదిలోనే అత్యంత క్లిష్టతరమైన కాక్లియర్ ఇంప్లాంటేషన్ సర్జరీలను విజయవంతంగా అత్యధిక సంఖ్యలో నిర్వహించింది. రాష్ట్రవ్యాప్తంగా ఒక్క సంవత్సరంలో సుమారు 70కి పైగా ఇలాంటి అరుదైన సర్జరీలను నిర్వహించిన ఏకైక హాస్పిటల్ మణిపాల్ హాస్పిటల్ కావడం గమనార్హం. ఇది మాత్రమేకాక మూడేళ్లు, అంతకంటే తక్కువ వయస్సు కలిగిన చిన్నారులకు బైలాటరల్ కాక్లియర్ ఇంప్లాంటేషన్ సర్జరీలు10 కి పైగా విజయవంతంగా నిర్వహించిన ఘనత కూడా మణిపాల్ హాస్పిటల్ దే కావడం విశేషం.

మణిపాల్ హాస్పిటల్ కన్సల్టెంట్ -ఈయన్టీ, హెడ్ అండ్ నెక్ మరియు కాక్లియర్ ఇంప్లాంట్ సర్జన్ డా. వీ. వెంకట కృష్ణ సందీప్, మాట్లాడుతూ,చిన్న పిల్లలకు అతి సున్నితమైన కాక్లియర్ ఇంప్లాంటేషన్ సర్జరీలను విజయవంతంగా నిర్వహించామని

కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా ఈ సర్జరీలను నిర్వహించడం గౌరవంగా భావిస్తున్నానని అన్నారు. పిల్లలందరికీ కాక్లియర్ ఇంప్లాంటేషన్ చికిత్సను ఉచితంగా అందించామని . ముఖ్యమంత్రి సహాయ నిధి, డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ ఆరోగ్య పథకం ద్వారా ఇప్పటి వరకు70 మందికి పైగా పిల్లలు చికిత్స పొందారని వీరందరికి పూర్తిస్థాయిలో చికిత్స పూర్తికాగా,వారందరూ ఇప్పుడు మాట్లాడగలుగుతున్నారు అని చెప్పారు.

శ్రీధర్ జాస్తి, ఆడియోలాజిస్ట్ మాట్లాడుతూ, చాలా మంది పిల్లలు పుట్టుకతోనే వినికిడి సమస్యను కలిగి ఉంటారు. ఫలితంగా తాము ఎప్పటికీ మాట్లాడ లేమని మానసికంగా ఆందోళన చెందుతుంటారని అలాంటి వారికి మేము పూర్తిస్థాయిలో కౌన్సిలింగ్ ఇస్తామని కాక్లియర్ ఇంప్లాంటేషన్ గురించి వివరించి వారికి అవగాహన కల్పిస్తామని తరువాత ఆ పిల్లలకు మణిపాల్ హాస్పిటల్స్ నుంచి ఉచిత వైద్యం అందిస్తామని . ఇలా మా దగ్గర కాక్లియర్ ఇంప్లాంటేషన్ ను పూర్తి చేసుకున్న పిల్లల్లో వినికిడి సమస్య లేకుండా విని మాట్లాడగలుగుతున్నారని వారి జీవితంలో ఈ సర్జరీ వెలుగులు నింపింది అని చెప్పవచ్చు''అని పేర్కొన్నారు.

మణిపాల్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ కంటిపూడి మాట్లాడుతూ "కాక్లియర్ ఇంప్లాంటేషన్ సర్జరీలు చేయడంలో ఆంధ్రప్రదేశ్ లో మణిపాల్ హాస్పిటల్ మొట్టమొదటి స్థానంలో ఉంది. మా వైద్యులు ఇప్పటివరకు 70 మందికి పైగాపిల్లలకు కాక్లియర్ ఇంప్లాంటేషన్ సర్జరీలు విజయవంతంగా నిర్వహించారమని తెలిపారు. ఇంత పెద్ద మొత్తంలో ఈ శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించడంతో మా హాస్పిటల్ వైద్యులు డా.వి.వెంకటకృష్ణ సందీప్, ఘనత సాధించిన చరిత్రసృష్టించారు.

డా.ఎ.జ

స్వయం ఉపాధిలో ఉన్న యువతకు సబ్సిడీ రుణాలు అందించాలి..

– జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 24: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని కోరుట్ల బస్టాండ్ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన వెర్ స్పాట్ మెన్స్ వేర్ షాపును శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ స్వయం ఉపాధిలో ముందుకు వస్తున్న యువతను గుర్తించి అన్ని రకాలుగా ఆదుకోవాల్సిన బాధ్యతప్రభుత్వంపై ఉందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ కల్పనలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు.

కేంద్ర ప్రభుత్వం ఏటా రెండు కోట్ల రూపాయలు ఇస్తామని, రాష్ట్ర ప్రభుత్వం ఇంటికో ఉద్యోగం ఇస్తామని ఉద్యోగ కల్పనలో పూర్తిగా విఫలమయ్యాయని దుయ్యబట్టారు. అందువల్ల స్వయం ఉపాధిలో ముందుకు వెళుతున్నటువంటి యువతను గుర్తించి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు సంబంధించిన వారికి సబ్సిడీపైన రుణాలు ఇవ్వాల్సిందిగా కోరారు. బ్యాంకర్స్ ఉన్నవారికి ఇవ్వడానికి ముందుకు వస్తున్న తరుణంలో లేనివారిని కూడా గుర్తించి రుణాలు ఇస్తే యువత స్వయం ఉపాధిలో ముందుకు వస్తారని ఆయన వ్యక్తపరిచారు.

సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టుల నుండి దరఖాస్తులు ఆహ్వానం

మెదక్, ఫిబ్రవరి 24: (నేటినిజం ప్రతినిధి):మెదక్ జిల్లా ఆసుపత్రి, తూప్రాన్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో కాంట్రాక్ట్ పద్ధతిన పనిచేయుటకు సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రసూతి మరియు గైనకాలజీ, అనస్తియా, పీడియాట్రిక్, రేడియాలజీ లో సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టు మూడు పోస్టులకు గాను అభ్యర్థులు ఆయా కోర్సులందు పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసి ఉండాలని ఎంపికైన వారికి నెలకు ఒక లక్ష రూపాయల వేతనం ఉంటుందని తెలిపారు. అదేవిధంగా ఊపిరితిత్తుల వైద్యుడు, జనరల్ వైద్యుడు రెండు పోస్టులకు గాను ఆయా కోర్సులందు పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసి ఉండాలని, ఎంపికైన వారికీ నెలకు 80 వేల వేతనం ఇవ్వబడుతుందని అన్నారు.

నందీశ్వర వెటర్నరీ మెడికల్ ఏజెన్సీ ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 24: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలోని కోరుట్ల బస్టాండ్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన నందీశ్వర వెటర్నరీ మెడికల్ ఏజెన్సీని మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా షాపు యాజమాన్యం రాపెల్లి గంగాధర–స్వాతిలకు

చైర్ పర్సన్ మాధవి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, మండలాల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం పట్టణంలో జరిగిన పలు వివాహ వేడుకలు, నూతన వస్త్రాలంకరణ కార్యక్రమాలలో చైర్ పర్సన్ మాధవి పాల్గొన్నారు.

ధ్వజ స్తంభ ప్రతిష్టాపనలో బీఆరెస్ నేత ఏనుగు మనోహర్ రెడ్డి ప్రత్యేక పూజలు

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 24: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ నియోజకవర్గం భీమారం మండలంలోని లింగంపేట గ్రామంలో జరుగుతున్న శ్రీ మహాగణపతి, శివలింగం, పార్వతీ, నందీశ్వర, సుబ్రమణ్య, నవగ్రహ సహిత ధ్వజ స్తంభ ప్రతిష్టాపన మహోత్సవంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి శుక్రవారం పాల్గొని, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఏనుగు మనోహర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండి, పాడి పంటలు సమృద్ధిగా పండాలని, స్వామివార్ల కృపా కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వంగ వెంకటేశం, ఆలయ కమిటీ చైర్మన్ ఎడుమల గంగా రెడ్డి,వైస్ ఎంపీపీ శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు సత్తిరెడ్డి, ఉపసర్పంచ్ వై గంగా రెడ్డి, ఆలయ వైస్ ఛైర్మన్ గోపు చిన్న మల్లయ్య, చిన్న సాయి రెడ్డి, లింగం, మనోజ్, బ్రహ్మానందం, జలపతి రెడ్డి, రవీందర్ రెడ్డి, మిట్టపెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు ఎప్పుడు వచ్చినా విజయం టీడీపీదే: చంద్రబాబు

ఏలూరు ఫిబ్రవరి 24 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: టీడీపీ శ్రేణులను ఆ పార్టీ అధినేత చంద్రబాబు ఎన్నికలకు సిద్ధం చేస్తున్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా విజయం టీడీపీదే విజయమని ధీమా వ్యక్తం చేశారు. గడపగడపకు మన ప్రభుత్వం అట్టర్ ఫ్లాప్ అవుతోందని ఎద్దేవాచేశారు. ఏపీని కాపాడుకోవడానికి అందరూ కలిసిరావాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. పోలీసుల వ్యవస్థను అండతో అరాచకాలు చేస్తున్నారని మండిపడ్డారు. టీడీపీకి కార్యకర్తలే బలం.. వారే ఆస్తి అని చంద్రబాబు స్పష్టం చేశారు. కార్యకర్తలు అనుకుంటే పార్టీ తేలిగ్గా గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఇన్నాళ్లు రాజకీయ నాయకులతో పోరాడామని, ఇప్పుడు వింత జంతువులతో పోరాడుతున్నామని ప్రకటించారు. ఎన్ని విమర్శలు వచ్చినా సీఎం జగన్?కు సిగ్గులేదన్నారు.

"వివేకాది అంతఃపుర హత్య. హా కిల్డ్ బాబాయ్ అని అడిగితే.. గూగుల్ సమాధానం చెప్పేస్తుంది. అతి భయంకరంగా మనిషిని చంపి.. గుండెపోటని ప్రచారం చేశారు. నారావారి రక్తచరిత్ర అన్న ఆరోపణలతో మోసం చేశారు. సాక్షి గుమస్తా సజ్జల నోటికి ఏది వస్తే అది వాగేస్తారు. సీబీఐ విచారణ జరుపుతుంటే.. అదంతా తప్పని సీఎం సలహాదారు అంటారు. రూ.40 కోట్ల సుపారీ ఇచ్చారు. ఆ డబ్బులు ఎవరు ఇచ్చారు. అనపర్తిలో కార్యకర్తల కృషిని అభినందిస్తున్నా. మాస్క్ అడిగిన పాపానికి దళిత డాక్టర్ సుధాకర్?ను, మానసికంగా వేధించి హింసించి చంపేశారు. నా నియోజకవర్గం కుప్పంలోనూ నన్ను అడ్డుకున్నారు. తిరుపతి ఎన్నికల్లో దొంగ ఓట్లు వేయించారు. మనం కట్టే పన్నులతో వాలంటీర్లకు జీతాలు ఇస్తారు. ఇప్పుడు గృహ సారథులను తీసుకువచ్చారు. గృహ సారథుల కింద వాలంటీర్లు పనిచేయాలి. గ్రామాల్లో ఉండే చిన్న సైకోలే గృహ సారథులంట. పోలీసు వ్యవస్థపై నాకు కోపం లేదు. సీఎం చెప్పినట్లు చేస్తే మీరే తరువాత జైలుకు పోతారు'' అని చంద్రబాబు హెచ్చరించారు.

మలకపేట మహాలక్ష్మి అమ్మవారికి డాక్టర్ గోలి మోహన్ ప్రత్యేక పూజలు

–నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలకు అమ్మవారు చల్లగా చూడాలి

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 24: (నేటినిజం ప్రతినిధి): నేటి మన దేశ మ్ ప్రతినిధి వేములవాడ నియోజకవర్గం కోనరావుపేట మండలం మలకపేట గ్రామంలో శుక్రవారం జరిగిన మహాలక్ష్మి అమ్మవారి జాతరక డాక్టర్ గోలి మోహన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు పటేల్ సంఘం, గ్రామ ప్రజలు డాక్టర్ గోలి మోహన్ ను సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా డాక్టర్ గోలి మోహన్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలను అమ్మవారు చల్లగా చూడాలని కోరుకున్నారు. గ్రామంలోని యువత ఊర్లో కాదు ఉద్యోగంలో ఉండాలని, ఉద్యోగంలో రాణించి, ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఉన్నతమైన చదువులకు అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, కెనడా లాంటి దేశాలు వెళ్లి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. గ్రామంలోని పేద విద్యార్థులకు, ప్రజలకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు అనంతరం గ్రామ మున్నూరు కపూ పటేల్ సంఘం గ్రామ యువకులు మాట్లాడుతూ ఎంతో మంది యువతకు ఆదర్శమవుతున్న డాక్టర్ గోలి మోహన్ ను కొనియాడారు. గ్రామంలో చాలామంది యువకులు చదువుకొని ఉన్నారని, వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. తదంతరం గ్రామ సర్పంచ్ వార్డ్ మెంబర్, యువకులు, గ్రామ ప్రజలు డాక్టర్ గోలి మోహన్ ను శాలువాతో సత్కరించారు.

బీఆర్ఎస్‌లో చేరిన విజయవాడ మాజీ మేయర్ తాడి శకుంతల

అమరావతి, ఫిబ్రవరి 24:: బీఆర్ఎస్ పార్టీ ఆంధ్రప్రదేశ్‌శాఖలో ప్రముఖుల చేరికలు మొదలయ్యాయి. రాష్ట్రంలోని పలువురు ప్రముఖులు శుక్రవారం బీఆర్ఎస్ ఏపీ అధ్యక్షుడు తోట చంద్రశేఖర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. విజయవాడ మాజీ మేయర్ తాడి శకుంతలతో పాటు మహిళా ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు మేఘవరపు వరలక్ష్మి , ఓబీసీ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాల్యాద్రి , పలువురు నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఏపీ అధ్యక్షుడు చంద్రశేఖర్ వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ భవిష్యత్‌లో బీఆర్ఎస్‌లోకి మరిన్ని చేరికలు ఉంటాయని వెల్లడించారు. మాజీ మేయర్ తాడి శకుంతల మాట్లాడుతూ బీఆర్ఎస్‌తోనే ఏపీ అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

ఎమ్మెల్యే రాజాసింగ్‌కు వరుసగా బెదిరింపు మెసేజ్‌లు..

హైదరాబాద్ ఫిబ్రవరి 24 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ కు గుర్తుతెలియని వ్యక్తులు బెదిరింపు మెసేజ్‌లు చేశారు. అయితే బెదిరింపుల మెసేజ్ పై రాజాసింగ్ ఆవేదన వ్యక్తం చేశారు. బెదిరింపులకు భయపడేది లేదని.. ధర్మం కోసం ప్రాణత్యాగానికి సిద్ధమని ప్రకటించారు. తెలంగాణ ప్రజలు ఆశీర్వాదం కావాలని గోషామహల్ ఎమ్మెల్యే తెలిపారు. బెదిరింపు కాల్స్, మెసేజ్‌లపై రాతపూర్వకంగా ఫిర్యాదు చేసిన డీజీపీ పట్టించుకోవటం లేదని ఫైర్ అయ్యారు. బీజేపీ, కాంగ్రెస్ లీడర్స్ మూవ్‌మెంట్ గురించి తెలుసుకోవటం కోసం ప్రభుత్వం కమాండ్ కంట్రోల్ రూం నిర్మించిందని తెలిపారు. "ఎమ్మెల్యేనైన నా పరిస్థితే ఇలా ఉంటే.. సామాన్యుల పరిస్థితి ఏంటి?" అంటూ ఎమ్మెల్యే ప్రశ్నించారు. ఎంఐఎం ఒత్తిడి వలనే బెదిరింపు కాల్స్ పై ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. పాతబస్తీ లో ఉగ్రవాదుల కు ఎంఐఎం ఆర్థికసాయం చేస్తోందని ఆరోపించారు. టెర్రరిస్టులను అరెస్ట్ చేస్తే.. ధర్నాలు చేసిన చరిత్ర ఎంఐఎంకు ఉందన్నారు. తనకు బెదిరింపు మెసేజ్‌లు చేస్తున్న వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. చంపేస్తామంటూ నాలుగైదు రోజులుగా వరుస మెసేజ్‌లు వస్తున్నాయని రాజాసింగ్ వెల్లడించారు.

వరుసగా బెదిరింపు మెసేజ్‌లు.. కాగా.. రాజాసింగ్‌కు గుర్తుతెలియని వ్యక్తులు బెదిరింపు మెసేజ్‌లు చేశారు. చంపేస్తామంటూ వరుసగా వాట్సప్ మెసేజ్‌లు పెట్టారు. మూడు రోజుల క్రితం రాజాసింగ్‌కు బెదిరింపు కాల్స్ రావడంతో డీజీపీకి ఫిర్యాదు చేశారు. తాజాగా మరోసారి గుర్తుతెలియని వ్యక్తులు బెదిరింపు సందేశాలు పంపారు. దీంతో పోలీసులకు మరోసారి రాజాసింగ్ ఫిర్యాదు చేయనున్నారు.

మీ ప్రేమా అనురాగాలను గుండెలో పదిల పరుచుకుంటా : జిల్లా విద్యాధికారి డాక్టర్ రాధా కిషన్

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 24: (నేటినిజం ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రప్రథమ జిల్లా విద్యాధికారి గా నాకు 2016 అక్టోబర్ లో ప్రభుత్వం పోస్టింగ్ ఇచ్చింది. బాధ్యతలు చేపట్టే ముందే అనుకున్న ఇక్కడ ఒక్క సంవత్సరం చేస్తే చాలానీ... మీ అందరి సహకారంతో ఆరున్నర ఎండ్లు జిల్లా విద్యాధికారి గా పని చేశా.ఇప్పటి వరకూ తెలంగాణ లో ఎవ్వరూ వరుసగా అన్నెండ్లు జిల్లా విద్యాధికారిగా పనిచేసిన దాఖలాలు లేవు.ఇక్కడ పనిచేసిన సమయంలో జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు , ముఖ్యంగా ఉపాధ్యాయుల సహకారం మరువలేనిదని జిల్లా విద్యాధికారి డాక్టర్ ధనాలకోట రాధా కిషన్ పేర్కొన్నారు.మీ ప్రేమానురాగాలను ఎన్నటికీ మర్చిపోలేనని, ఈ జ్ఞాపకాలను గుండెలోపదిలపరుచుకుంటానాని జిల్లా విద్యాధికారి అన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యాధికారిగా ఆరున్నర సంవత్సరాల పాటు సుదీర్ఘకాలం పనిచేసిన డాక్టర్ ధనాలకోట రాధా కిషన్ ను ప్రభుత్వం మెదక్ జిల్లా విద్యాధికారిగా బదిలీ చేసింది.ఈ నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం సిరిసిల్ల పట్టణం వెంకంపేట జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో డాక్టర్ ధనాలకోట రాధా కిషన్ కు పాఠశాల ఉపాధ్యాయులు వీడ్కోలు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి డాక్టర్ ధనాలకోట రాధా కిషన్ మాట్లాడుతూమంత్రి కే తారక రామారావు మార్గదర్శనంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తన శాయశక్తుల కృషి చేశానని ఆయన తెలిపారు.పదవ తరగతి ఫలితాల్లో జిల్లాను ముందంజలో నిలిపామన్నారు.2016లో ఉన్న స్కూళ్లకు, ఇప్పుడు చూస్తున్న స్కూళ్లను చూస్తే గణనీయ అభివృద్ధి కనిపిస్తోందన్నారు. జిల్లా విద్యాధికారిగా పనిచేసే సమయంలో జిల్లాలో ప్రజా ప్రతినిధుల సహకారంతోపాటు ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయుల సహకారం మరువలేనని జిల్లా విద్యాధికారి తెలిపారు.ఇక్కడ పనిచేస్తున్న సమయం తనకు కుటుంబంతో నే ఉన్నట్లు ఉండేదన్నారు.ఇదే స్ఫూర్తితో మెదక్ జిల్లాలో జిల్లా విద్యాధికారి గా విద్యాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.అనంతరం పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం జిల్లా విద్యాధికారి ఘనంగా సన్మానించింది.

డి ఈ వో ను సన్మానించి డిపిఆర్ఓ

రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యాధికారిగా ఆరున్నర సంవత్సరాల పాటు సుదీర్ఘకాలం పనిచేసిన డాక్టర్ ధనాలకోట రాధా కిషన్ మెదక్ జిల్లా విద్యాధికారిగా బదిలీ అయిన నేపథ్యంలో జిల్లా పౌర సంబంధాల అధికారి మామిండ్ల దశరథం శుక్రవారం సిరిసిల్ల పట్టణం వెంకంపేట జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో పుష్పగుచ్చంతో సన్మానించారు.డాక్టర్ ధనాలకోట రాధా కిషన్ రాజన్న సిరిసిల్ల జిల్లాకు ప్రప్రథమ జిల్లా విద్యాధికారి గా విశేష సేవలు అందించారని కొనియాడారు.

వేసవిలో విద్యుత్ కోతలుండొద్దు- సీఎం జగన్

అమరావతి, ఫిబ్రవరి 24:వేసవిలో విద్యుత్ కోతలు ఉండకూడదంటూ అధికారులను ఏపీ ముఖ్యమంత్రి జగన్ ఆదేశించారు. బొగ్గు నిల్వల విషయంలో ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈరోజు తన క్యాంపు కార్యాలయంలో ఇంధనశాఖపై జగన్ సమీక్ష నిర్వహించారు. సమీక్షా సమావేశంలో జగన్ మాట్లాడుతూ థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు కొరత రాకుండా చూసుకోవాలని సూచించారు. రైతులకు వ్యవసాయ కనెక్షన్ల మంజూరులో ఎలాంటి జాప్యం జరగకూడదని ఆదేశించారు. ఈ సందర్భంగా అధికారులు స్పందిస్తూ ఏ నెలలో దరఖాస్తు చేసుకుంటే అదే నెలలో కనెక్షన్లు మంజూరు చేస్తామని చెప్పారు.

మార్చ్ నాటికి మరో 20 వేలకు పైగా కనెక్షన్లను మంజూరు చేస్తామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే 100 విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణాలు పూర్తవుతున్నాయని చెప్పారు. మార్చ్ నెలాఖరుకు ఇవన్నీ పూర్తవుతాయని అన్నారు. పేదలందరికీ ఇళ్లు పథకం కింద నిర్మాణాలను పూర్తి చేసుకున్న వారికి వెంటనే విద్యుత్ కనెక్షన్లను ఇస్తున్నామని చెప్పారు. కరెంట్ కోతల వల్ల ప్రజలు ఇబ్బంది పడే పరిస్థితే రాకూడదని చెప్పారు. విద్యుత్ కోతలు లేకుండా ఉండేలా అధికారులు అన్ని చర్యలను తీసుకోవాలని చెప్పారు. ఈ సమావేశానికి విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, చీఫ్ సెక్రటరీ జవహర్ రెడ్డి, ఇంధనశాఖ స్పెషల్ సీఎస్ విజయానంద్, పరిశ్రమల శాఖ స్పెషల్ సీఎస్ కరికాల వలవెన్, ఆర్థిక శాఖ కార్యదర్శి గుల్జార్, ట్రాన్స్ కో జేఎండీ పృథ్వీరాజ్ తదితరులు హాజరయ్యారు.

జిల్లాలోని అన్ని నియోజక వర్గాలలో పిరియాడికల్ బి.టి. రోడ్డు రెన్యూవల్ పనులు

మెదక్, ఫిబ్రవరి 24: (నేటినిజం ప్రతినిధి):జిల్లాలోని అన్ని నియోజక వర్గాలలో పిరియాడికల్ బి.టి. రోడ్డు రెన్యూవల్ పనులు చేపట్టవలసినదిగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. శుక్రవారం తన ఛాంబర్ లో రోడ్లు, రహదారులు, పంచాయత్ రాజ్ రోడ్ల నిర్మాణ పనుల ప్రాతిని సమీక్షిస్తూ ఆర్ అండ్ బి శాఖ ద్వారా గత సంవత్సరం 16 కోట్ల 71 లక్షల ఖర్చు తో 46. 39 కిలో మీటర్ల బి.టి. రోడ్డు పునరుద్ధరణ కు చేపట్టిన 9 పనులను, ఈ ఆర్థిక సంవత్సరం 47 కోట్ల 68 లక్షల వ్యయంతో 87 .51 కిలో మీటర్ల మేర రోడ్డు పునరుద్ధరణ చేపట్టిన 15 పనులకు సంబంధించి టెండర్లు పూర్తైన వాటికి వెంటనే బి.టి. రోడ్డు రెన్యూవల్ పనులు చేపట్టాలని సూచించారు. టెండరు దశ , అగ్రిమెంట్ పూర్తి కానీ వాటిపై తగు చర్యలు తీసుకొని త్వరితగతిన పనులు చేపట్టాలని సూచించారు. అం దుకు అవసరమైన మెషినరీ అందు బాటులో ఉంచుకొని కూలీలకు ఎక్కువ పెట్టి నిర్దారిత సమయంలోగా పను లు పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, ఆర్ అండ్ బి డిప్యూటీ ఈఈ వెంకటేశం, పంచాయత్ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు మన బడి కార్యక్రమం

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు మన బడి కార్యక్రమం క్రింద చేపట్టిన పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టి మార్చి నాటికి పూర్తయ్యేలా ఇంజనీరింగ్ అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీలు, మండల నోడల్ అధికారులు, ఎంఈఓలు, ఎంపిడిఓలు,ఎంపిఓ లతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ 30 లక్షల లోపు ఉన్న 256 కాంపోనెంట్ పనులు 80 శాతం మార్చి నాటికీ ఎట్టి పరిస్థితులలో ఖచ్చితంగా పూర్తయ్యేలా చూడాలని అన్నారు. 30 లక్షల నుండి కోటి రూపాయల లోపు పనులకు సంబంధించి టెండర్ ద్వారా రాని పక్షంలో ఎస్.ఏం.సి తీర్మానంతో నామినేషన్ పద్ధతిన పనులు చేపట్టటకు ప్రభుత్వం అనుమతిచ్చిందని , ఎస్ ఏం సి ద్వారా లేదా మంచి కాంట్రాక్టర్ ద్వారా వెంటనే పనులు మొదలు పెట్టాలని, నిధుల కొరత లేదని, ప్రభుత్వం వద్ద 300 కోట్లు ఈ పథకం క్రింద సిద్ధంగా ఉన్నాయని అన్నారు. చేసిన పనులకు వెంటవెంటనే ఏం.బి. రికార్డు చేసి ఎఫ్.టి.ఓ. పోర్టల్ లో నమోదు చేసి కలెక్టర్ లాగిన్ కు పంపిన వెంటనే నిధులు మంజూరు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. కాబట్టి అధికారులు కుంటిసాకులు చెప్పకుండా నిబద్ధతతో పనిచేస్తూ నిరంతరాయంగా పనులు జరిగేలా చూడాలని, పనులు పరుగు పెట్టించాలని హితవు చెప్పారు. మొదటి విడతగా చేపట్టిన 313 పాఠశాలలో 273 కాంపోనెంట్ పనులు వివిధ దశలలో ఉన్నాయని, నిర్మాణాలు పూరైన వాటికి ప్రభుత్వం నిర్దేశించిన స్పెసిఫికేషన్ మేరకు పెయింటింగ్ వేయాలని సూచించారు. క్వాలిటీ కంట్రోల్ ఇంజనీరింగ్ అధికారులు కూడా ప్రతి రోజు నిర్మాణంలో ఉన్న పనుల నాణ్యత పరిశీలించి నివేదిక అందజేయాలన్నారు. ఉపాధి హామీ పథకం క్రింద మంజూరు ఇచ్చిన ప్రహరీ గోడలు, వంట గది , శౌచాలయాల వంటి నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని, వారం లోగా చేసిన పనులకు డబ్బులు చెల్లించడం జరుగుతుందని అన్నారు. సర్పంచులు ముందుకు రాని పక్షంలో కాంట్రాక్టర్ల ద్వారా పనులు మొదలు పెట్టాలని అధికారులకు సూచించారు. సమావేశాలు పెట్టి అలర్ట్ చేసిన పనులు నత్తనడకన సాగుతుండడంపట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తూ నిర్దేశిత కాలంలో పూర్తికాకపోతే అందుకు డిప్యూటీ ఈ ఈలు, ఏ ఈ లు పూర్తి భాధ్యత వహించవలసి ఉంటుందని అన్నారు. పాఠశాలలకు కావలసిన డ్యూయల్ డెస్క్, గ్రీన్ చాక్ బోర్డు ల ఏర్పాటుకు ప్రతిపాదనలు ఇవ్వవలసినదిగా డీఈఓ కు సూచించారు. పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లాను అగ్రస్థానంలో నిలుపుటలో ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేయాలని కోరారు. విద్యార్థుల ప్రతిభను బట్టి మూడు క్యాటగిరీలుగా విభజించి ప్రత్యేక తరగతుల ద్వారా సబ్జెక్టు నిష్ణాతులతో మంచి బోధన అందించాలని, వారి సందేహాలను నివృత్తి చేస్తూ ప్రోత్సహించాలన్నారు. మానసిక ఒత్తిడికి గురికకుండా, సైకలాజికల్ గా వారిలో మనోస్థైర్యం కలిగించుటకు మోటివేటర్ లతో అవగాహన కలిగించాలన్నారు. వారికి చక్కటి స్నాక్స్ అందించాలని అన్నారు. ఈ సమావేశంలో డీఈఓ రమేష్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీ ఇంజనీరింగ్ అధికారులు, మండల నోడల్ అధికారులు, మండల విద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా దేశీయ మరియు విదేశీ పెట్టుబడుల కోసం ఏకీకృత డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ను అందిస్తున్న ఆంధ్రప్రదేశ్

హైదరాబాద్, ఫిబ్రవరి 24:వ్యాపార నిర్వహణ ఖర్చులు, రిస్క్‌ను తగ్గించడం లక్ష్యంగా చేసుకున్న ప్రభుత్వం ; రెగ్యులేటరీ వాతావరణాన్ని వ్యాపారాలకు మరింత అనుకూలంగామార్చడంతో పాటుగా అత్యుత్తమ శ్రేణి సదుపాయాలు, సమగ్రమైన సహాయాన్ని వ్యాపార యూనిట్లకు అందించడం చేయనుంది. హైదరాబాద్, 24 ఫిబ్రవరి 2023 : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నేడు విజయవంతంగా పారిశ్రామిక సదస్సును హైదరాబాద్‌లో నిర్వహించింది. విశాఖపట్నంలో మార్చి 03?04 తేదీలలో నిర్వహించతలపెట్టిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్–2023లో భాగంగా తాము నిర్వహిస్తున్న దేశీయ రోడ్ షోలలో ఇది చివరిది. ఈ రోడ్‌షోలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తమ సహజవనరులు, మౌలిక సదుపాయాలలో భారీ పెట్టుబడులు, తమకున్న ల్యాండ్ బ్యాంక్ తదితర అంశాలను ఈ సమావేశంలో వెల్లడించింది. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు, వాణిజ్యం, ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ , చేనేత, టెక్స్‌టైల్స్ శాఖామాత్యులు గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ ఇప్పటివరకూ ఢిల్లీ, ముంబై, బెంగళూరు, చెన్నైలలో నిర్వహించిన రోడ్ షోలకు సానుకూల స్పందన లభించిందన్నారు. ఈ తరహా సమావేశాలు భాగస్వామ్యాలను మెరుగుపరచనుందన్నారు.ఆంధ్రప్రదేశ్ వాసులకు హైదరాబాద్ అంటే అమిత ఇష్టమన్న ఆయన బయాలజీ, సాంకేతికత, లైఫ్‌సైన్సెస్, డాటా సైన్స్ తదితర రంగాలలో ఈ నగరం చక్కటి ప్రతిభ కనబరిచిందన్నారు. హైదరాబాద్, విశాఖపట్నం నగరాల మధ్య సారుప్యతలు ఉన్నాయంటూ చక్కటి పారిశ్రామిక కేంద్రంగా విశాఖ నగరం వెలుగొందుతుందన్నారు. త్వరలోనే తాము నూతన పారిశ్రామిక విధానం పరిచయం చేయనున్నామంటూ నౌకాధారిత పారిశ్రామిక అభివృద్ధి , స్టార్టప్ సంస్కృతి, సమ్మిళిత పారిశ్రామికాభివృద్ధిపై దృష్టి సారించామన్నారు. దేశీయ , అంతర్జాతీయ పెట్టుబడుల కోసం ఏకీకృత డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ను తమ సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా అందించనున్నామన్నారు. తమ వ్యాపార సంస్థలను గరిష్టంగా 21 రోజులలో ఏర్పాటుచేసుకునేందుకు అనువంతలం అందించనున్నామన్నారు.ఆంధ్రప్రదేశ్ ఆర్థిక, ప్రణాళిక, కమర్షియల్ పన్నులు, అసెంబ్లీ వ్యవహారాలు, నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖామాత్యులు బుగ్గన రాజేంద్రనాథ్ సైతం ఈ రోడ్‌షోలో భాగమయ్యారు. ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్ర